


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 7 మార్చి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 133
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ ద్వాదశి రా.10.21, ఉత్తరాషాఢ ఉ.9.50 వ్యర్థం మ.1.37 నుంచి 3.08 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.00 నుంచి 10.58 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు


# అండర్ వాటర్ మెట్రో


6లో

● టన్నెల్‌ను ప్రారంభించి ప్రయాణించిన మోడీ
● విద్యార్థులతో కలిసి ప్రయాణం

భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా లో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్‌ప్లనేడ్ నుంచి హావ్‌డా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని వెళ్లారు. ప్రధాని వెంట భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు మెట్రో ప్రాజెక్టులను మోదీ నేడు ప్రారంభించారు.

# నేడు ఢిల్లీకి చంద్రబాబు


7లో

● టీడీపీ రెండో జాబితాపై కసరత్తు ● మరోవైపు బిజేపితో పొత్తు వ్యవహారంపై చర్చ ● ఢిల్లీలో అమిత్ షాతో చర్చించే అవకాశం ● బాబు నివాసానికి క్యూ కడుతున్న ఆశావహులు

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల రెండో జాబితా త్వరలోనే విడుదల కానుందని తెలుస్తోంది. జనసేన పార్టీతో పొత్తు వల్ల కొన్నిస్థానాల్లో సీట్ల సర్దుబాటు చేయాల్సి ఉంది. అందుకే అటు జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, ఇటు టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యి సీట్ల కేటాయింపు చర్చించారని అంటున్నారు.

# ప్రజల నమ్మకం బుట్టదాఖలు

● జిమ్‌కార్బెట్‌లో సఫారీ కేసుపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు ● ఉత్తరాఖండ్ మాజీ మంత్రి, ఓ అధికారి తీరును తప్పుపట్టింది ● పులుల జీవనాన్ని దెబ్బతీయవద్దని హెచ్చరికలు ● ఒక అడవి పులిని రక్షిస్తే.. పులి అడవిని రక్షిస్తుంది ● అడవికి జరిగిన నష్టాన్ని సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీ చేయాలి
● టైగర్ రిజర్వులను పరిశీలించి సూచనలకు ముగ్గురు సభ్యుల కమిటీ


6లో

జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ బఫర్ జోన్లలో మాత్రమే సఫారీని నిర్వహించాలని సుప్రీం కోర్టు బుధవారం సూచించింది. అడవి మధ్య భాగంలోకి ప్రవేశించి పులుల జీవనాన్ని దెబ్బతీయవద్దని హెచ్చరించింది. ఈ నేషనల్ పార్క్ మధ్యలో పులుల సఫారీ, జూను ఏర్పాటు చేసి జంతువులను బోన్లలో ప్రదర్శనకు ఉంచాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం గతంలో ప్రతిపాదించింది. దీనిపై జంతుప్రేమికుడు, లాయర్ గౌరవ్ బన్సల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ క్రమంలో జిమ్ కార్బెట్లో చెట్ల నరికివేత, అక్రమ నిర్మాణాల విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించింది. న్యాయమూర్తులు స్పందిస్తూ.. ఒక అడవి పులిని రక్షిస్తే.. పులి అడవిని రక్షిస్తుంది. వాటి సంరక్షణ నిబంధనలకు సఫారీ నిర్వహణ విరుద్ధం. అయినా కానీ, ఉపాధిని దృష్టిలో పెట్టుకొని కేవలం నేషనల్పార్క్ బఫర్ జోన్లో మాత్రమే దానిని నిర్వహించేందుకు కోర్టు అనుమతిస్తోంది.

## ఇన్నాళ్లూ పాలన మొదలు పెట్టడానికి ఏం అడ్డొచ్చింది


2లో

● ఎన్నికల ముందు పదేళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు
● జగన్ విశాఖ విజన్ ప్రకటనపై షర్మిల సెటైర్లు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం


3లో

● రైతులకు అండగా ప్రభుత్వం ● ఆన్‌లైన్‌లో రైతు నేస్తంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి


# దశాబ్దాల కల నెరవేరింది

● వెలిగొండ పూర్తి చేయడం దేవుడు రాసిన స్క్రిప్ట్ ● వెలిగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం
● 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం ● నాన్న శంకుస్థాపన చేసిన కొడుకుగా అద్భుతమైన ప్రాజెక్ట్‌ను పూర్తి చేసా ● ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్ధాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్ధాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.


2లో

## అంతా ఇంతే!




ఆయనేమో మనల్ని 'బంధు'వులు అన్నారు, ఈయనేమో నేస్తాలు అంటున్నారు

# సీమలో లోకేశ్ మలివిడత శంఖారావం

● నేటి నుంచి హిందూపురం నుంచి ప్రారంభం ● కేడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేయనున్న యువనేత ● అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యం

రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేశ్ మలివిడత శంఖారావం యాత్ర చేపడతారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి. రాయలసీమలో పార్టీ కేడర్ ను సమాయత్తం చేయడానికి గురువారం (ఈ నెల 7) హిందూపురం నుంచి యాత్రకు శ్రీకారం చుడతారని తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై కేడర్ కు యువనేత దిశానిర్దేశం చేస్తారని పార్టీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా మన టీడీపీ, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలతో భేటీ అయి వారికి ప్రశంసాపత్రాలను అందజేస్తారు.


2లో

## సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల్లో బైడెన్, ట్రంప్ హవా



● అమెరికాలో అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం 15 రాష్ట్రాల్లో ప్రైమరీలు
● రిపబ్లికన్ పార్టీలో ట్రంప్, డెమొక్రటిక్ పార్టీలో బైడెన్ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్న వైనం

వివరాలు-6లో

## వివేకా హత్య వెనుక సీఎం జగన్

● అప్రూవర్‌గా మారిన దస్తగిరి హాట్ కామెంట్స్ ● సీఎం జగన్‌కు ఓటు అడిగే హక్కు ఉందా.?
● డ్రామాలాడుతున్నది ఎవరో తెలుసు


7లో

## టిడిపిలో చేరిన ఖిద్మత్ టీమ్ వ్యవస్థాపకులు షేక్ షఫీ



ఉండవల్లి :- నవులూరుకు చెందిన ఖిద్మత్ టీమ్ అధ్యక్షులు షేక్ షఫీ టీడీపీలో చేరారు. యువనేత నారా లోకేష్ సమక్షంలో బుధవారం తన అనుచరులు, మద్దతుదారులైన 200 మందితో కలిసి షఫీ పార్టీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గంలో షేక్ షఫీ అందరికి సుపరిచితమే. నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు దగ్గరగా ఉంటున్నారు. ఎన్నో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను, పేద కుటుంబాల వైద్య ఖర్చులకు సహాయ సహకారాలు అందించారు. అలాగే కోవిడ్ సమయంలో అనాథలు, పేదలకు విశేష సేవలందించారు. నియోజకవర్గంలో అనాథ శవాలకు దహన సంస్కారాలు తమ కమిటీ సభ్యులతో కలిసి స్వయంగా నిర్వహించి మానవత్వం చాటుకుంటున్నారు. అందరికీ ఆత్మబంధువు అయ్యారు. ఎవరైనా అనాథలు ఇబ్బందుల్లో ఉంటే షఫీ ఒక్క కాల్ తో వాలిపోతారు. అటువంటి వ్యక్తి నారా లోకేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికారంలోకి లేనప్పటికీ నియోజకవర్గంలో నారా లోకేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని ఖిద్మత్ అధ్యక్షులు షేక్ షఫీ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో లోకేష్ గెలువుకు తన వంతు కృషి చేస్తానని, నారా లోకేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించి మన మంగళగిరిని ఆదర్శ మంగళగిరిగా చేసుకుందామని షఫీ వ్యాఖ్యానించారు. వీరితో పాటు కంఠంరాజుకొండూరుకు చెందిన 25 దళిత కుటుంబాలు, 25 యాదవ సామాజికవర్గ కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్న వారికి రాబోయే రోజుల్లో తగిన ప్రాధాన్యతనిస్తామని చెప్పారు.

# దశాబ్ధాల కల నెరవేరింది

● వెలిగొండ పూర్తి చేయడం దేవుడు రాసిన స్క్రిప్ట్ ● వెలిగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం ● 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం ● నాన్న శంకుస్థాపన చేసిన కొడుకుగా అద్భుతమైన ప్రాజెక్ట్‌ను పూర్తి చేసా ● ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



వెలుగొండ : వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్ధాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్ధాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కుమారుడిగా ఈ ప్రాజెక్టును నేనే పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడి రాసిన స్క్రిప్ట్. ఈ ప్రాజెక్టుతో 30 మండలాల్లో 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాం. ఈ టెన్నల్ వల్ల ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలకు ప్రయోజనం కలుగుతుంది. వెలిగొండ ప్రాజెక్టుతో నాలుగు లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

## టీడీపీకి బీసీలు ఎప్పుడో దూరమయ్యారు



విజయవాడ.. టిడిపికి బీసీలు ఎప్పుడో దూరమైపోయారన్నారు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని. చంద్రబాబు సామాజిక వర్గం, ఆయన కోటరీకే టిడిపిలో ప్రాధాన్యత ఉంటుందని విమర్శించారు. అన్ని విభాగాల్లో బీసీలకు 50% పదవులు ఇస్తున్న ఘనత సీఎం జగన్‌దేనన్నారు. చంద్రబాబు సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దానికి నిదర్శనం గుడివాడే అన్నారు. పార్టీ కోసం పని చేసే వారిని కాకుండా 150 కోట్లకు గుడివాడ సీటును ఎన్నారైకు అమ్ముకున్నారని ఆరోపించారు. అమెరికా ఎన్ఆర్ఐకు గుడివాడ ప్రజలు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ఎంపీ పదవి కోసమే పురందేశ్వరి ఆరాట పడుతున్నారని కామెంట్ చేశారు. జగన్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తుందని పురుందేశ్వరి బాధపడుతున్నారని అన్నారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారంగానే ఏపీ ప్రభుత్వం అప్పులు చేస్తుందని స్పష్టం చేశారు. పరిమితికి మించి చేసినట్లయితే ఢిల్లీలో ఫిర్యాదు చేయొచ్చు కదా అనిప్రశ్నించారు. ఎంపీ అవ్వడానికి బిజెపిని టీడీపీకి తాకట్టు పెట్టడానికి పురిందేశ్వరి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

# సీమలో లోకేశ్ మలివిడత శంఖారావం

● నేటి నుంచి హిందూపురం నుంచి ప్రారంభం ● కేడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేయనున్న యువనేత ● అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యం



విజయవాడ.. రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేశ్ మలివిడత శంఖారావం యాత్ర చేపడతారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి. రాయలసీమలో పార్టీ కేడర్ ను సమాయత్తం చేయడానికి గురువారం (ఈ నెల 7) హిందూపురం నుంచి యాత్రకు శ్రీకారం చుడతారని తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై కేడర్ కు యువనేత దిశానిర్దేశం చేస్తారని పార్టీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా మన టీడీపీ, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలతో భేటీ అయి వారికి ప్రశంసాపత్రాలను అందజేస్తారు. తొలివిడతలో ఉత్తరాంధ్రలోని 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపింది.

టీడీపీ-జనసేన కార్యకర్తలతోపాటు పెద్దఎత్తున ప్రజలు శంఖారావం సభలవద్దకు చేరుకొని జగన్ పాలనలో తాము పడుతున్న ఇబ్బందులను యువనేతకు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో శంఖారావం మలివిడత యాత్రను తన మామ, ఆంధ్రుల అభిమాన కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నుంచి ప్రారంభించనున్నారు. తొలిరోజు ఉదయం హిందూపురం, మధ్యాహ్నం మడకశిర, సాయంత్రం పెనుకొండ నియోజకవర్గాల్లో శంఖారావం సభలు నిర్వహిస్తారు. ఈ నెల 8 న ఉదయం పుట్టపర్తి, మధ్యాహ్నం కదిరి సభలకు లోకేశ్ హాజరవుతారు. శివరాత్రి నేపథ్యంలో 9న యాత్రకు తాత్కాలిక విరామం ఉంటుంది. తిరిగి ఈ నెల 10 నుంచి యాత్ర యథావిధిగా కొనసాగనుంది.

***యువగళం స్ఫూర్తితోనే శంఖారావం***

జగన్ విధ్వంసక పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు స్వాంతన చేకూర్చి, ప్రజల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా యువనేత లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర అధికారపార్టీకి కంటిమీద కునుకులేకుండా చేసింది. 226 రోజులపాటు 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 3132 కి.మీ.లు సాగిన పాదయాత్రలో లక్షలాది మంది ప్రజలు యువనేతను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. ఈ అనూహ్య స్పందనను చూసి సహించలేక యువగళం యాత్రను అడ్డుకునేందుకు జగన్ ప్రభుత్వం కుట్రపన్నింది.

పార్టీ అధినేత చంద్రబాబును తప్పుడు కేసుల్లో ఇరికించి జైలులో పెట్టడంతో యువగళానికి 79 రోజులపాటు సుదీర్ఘ విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ విశాఖ జిల్లా అగనంపూడి వద్ద యువగళాన్ని గత ఏడాది డిసెంబర్ 18న అర్ధాంతరంగా ముగించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలను రాబోయే ఎన్నికలకు సిద్ధంచేయడంతోపాటు బాబు సూపర్ 6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువనేత లోకేశ్ శంఖారావం యాత్రకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేయడంలో సూపర్ సక్సెస్ సాధించిన యువగళం స్ఫూర్తితోనే లోకేశ్ శంఖారావాన్ని పూరించారు.

***యువనేత నారా లోకేశ్ శంఖారావం వివరాలు***

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 7-3-2024 (గురువారం) కార్యక్రమ వివరాలు

హిందూపూర్ అసెంబ్లీ నియోజకవర్గం (జీటీఎం లేఅవుట్, లోటస్ పబ్లిక్ స్కూలు దగ్గర)

ఉదయం 10.00 హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బీకే పార్థసారథి ప్రసంగం.

10.05 ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టీసీ వరుణ్ ప్రసంగం.

10-15 బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.

10.32 హిందూపూర్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఆకుల ఉమేష్ ప్రసంగం.

10.34 హిందూపూర్ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ నందమూరి బాలకృష్ణ ప్రసంగం.

10.36 హిందూపూర్ నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేశ్ ప్రసంగం.

10.56 పార్టీ కేడర్ తో లోకేశ్ ముఖాముఖి.

11.26 పార్టీ కేడర్ కు లోకేశ్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.

11.28 పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేశ్.

11.29 పార్టీకేడర్ తో యువనేత లోకేశ్ గ్రూప్ సెల్ఫీ.

12.00 యువనేత నారా లోకేశ్ మడకశిర నియోజకవర్గానికి చేరిక.

2.30 మడకశిర నియోజకవర్గంలో భోజన విరామం.

మధ్యాహ్నం:: మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం (చీపులేటి గ్రామం, మడకశిర మున్సిపాలిటీ)

2.30 హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బీకే పార్థసారథి ప్రసంగం.

2.35 ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టీసీ వరుణ్ ప్రసంగం.

2-45 బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేశ్ అభినందన.

3.02 మడకశిర నియోజకవర్గ జనసేన సమన్వయకర్త టి. రంగస్వామి ప్రసంగం.

3.04 మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ఎమ్.ఈ సునీల్ కుమార్ ప్రసంగం.

3.06 మడకశిర నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేశ్ ప్రసంగం.

3.26 పార్టీ కేడర్ తో యువనేత లోకేశ్ ముఖాముఖి.

3.54 పార్టీ కేడర్ కు లోకేశ్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.

3.58 పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేశ్.

3.59 పార్టీకేడర్ తో యువనేత లోకేశ్ సెల్ఫీ.

4.55 యువనేత పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

సాయంత్రం:: పెనుకొండ నియోజకవర్గం (తేజో కిరణ్ ఫ్యాక్టరీ, మడకశిర రోడ్, పెనుకొండ)

5.00 హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బీకే పార్థసారథి ప్రసంగం.

5.05 ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టీసీ వరుణ్ ప్రసంగం.

5-15 బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేశ్ అభినందన.

5.32 పెనుకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఈడిగ కుమార్ ప్రసంగం.

5.34 పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ ఎస్.సవిత ప్రసంగం.

5.36 పెనుకొండ నియోజకవర్గ శంఖారావంలో యువనేత నారా లోకేశ్ ప్రసంగం.

5.56 పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేశ్ ముఖాముఖి.

6.26 పార్టీ కేడర్ కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.

6.28 టిడిపి కార్యకర్తలచే యువనేత లోకేశ్ ప్రతిజ్ఞ.

6.29 పార్టీ కేడర్ తో యువనేత లోకేశ్ గ్రూప్ సెల్ఫీ.

6.30 రోడ్డుమార్గం ద్వారా పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రయాణం

7.15 పుట్టపర్తి నియోజకవర్గానికి చేరుకుని, అక్కడ బస చేస్తారు.

## చెవిరెడ్డి ఓ భూకబ్జా రెడ్డి



అమరావతి: ఐదేళ్లపాటు ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్‌లో అక్రమంగా సంపాదించిన వైకాపా నేతలు.. అది చాలదంటూ పేదల భూములు లాక్కుంటున్నారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. తిరుపతి తుమ్మలగుంటలోని హాథీరాంజీ మఠం స్థలాల్లో పేదల ఇళ్లు కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెదేపా నేతలను గృహ నిర్బంధం చేసి అర్ధరాత్రి వెళ్లి జేసీబీలతో పేదల ఇళ్లు కూల్చేస్తారా? అని మండిపడ్డారు. వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భూకబ్జా రెడ్డిగా మారిపోయారని దుయ్యబట్టారు. హాథీరాంజీ మఠం స్థలంలో 30 ఎకరాలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆక్రమించారు. 2.50 ఎకరాల్లో తన భార్య పేరుతో గెస్ట్ హౌస్ కట్టుకున్నారు. పేదల స్థలాల లాక్కునేందుకే ఎమ్మెల్యే ఈ దారుణానికి ఒడిగట్టారు. పేదల ఇళ్లు కూల్చిన అధికారులకు ఆ పక్కనే ఉన్న ఎమ్మెల్యే బంధువుల ఇళ్లు కనపడలేదా? వాటిని ఎందుకు కూల్చలేదు? కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించి పేదలకే ఇవ్వాలి అని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## ఇన్నాళ్లూ పాలన మొదలు పెట్టడానికి

# ఏం అడ్డొచ్చింది

● ఎన్నికల ముందు పదేళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు ● విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర ● గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం.. మీవంతు ● జగన్ విశాఖ విజన్ ప్రకటనపై షర్మిల సెటైర్లు



అమరావతి: విశాఖ విజన్ పేరుతో సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. పరిపాలనా రాజధానిలో ఇన్నాళ్లూ పాలన మొదలు పెట్టడానికి ఏం అడ్డొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పదేళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు కాదా? అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. పరిపాలనా రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్లుగా మోసం చేయడం మీ చేతకాని కమిట్‌మెంట్. ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా.. చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్. ఆంధ్రుల తలమానికం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్. గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం.. ఇదే విశాఖపై వైకాపా విజన్ అని షర్మిల వ్యంగ్యంగా పేర్కొన్నారు.

# అట్టహాసంగా జగన్ డ్రామాలు

● ఎన్నికల్లో లబ్ధికోసమేనని పసిగట్టిన పశ్చిమ ప్రకాశం జిల్లా రైతులు ● గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌లో 3 గేట్లు పెట్టని ముఖ్యమంత్రి ● ప్రాజెక్ట్ పరిధిలో 11 ముంపు గ్రామాల 7 వేలమంది రైతులకు నేటికీ పరిహారం అందలే ● ఫీడర్ కాలువ లైనింగ్ పనులు, కొల్లం వాగు వద్ద హెడ్ రెగ్యులేటరీ వర్క్స్ పూర్తికాలేదు ● డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణంతో పాటు, వాటిపై వంతెనలు నిర్మించాల్సి ఉంది ● యుద్ధప్రాతిపదికన పనులు చేసినా ప్రాజెక్ట్ పూర్తికావడానికి ఏడాదిన్నరకు పైగా పడుతుంది ● అసమగ్ర ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం వింతగా ఉందన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



ఒంగోలు .. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం పేరుతో జగన్ రెడ్డి అతిపెద్ద డ్రామా నడిపాడని, మొత్తం నిర్మాణం పూర్తికాకుండా, ఇంకా రూ.2వేల కోట్ల విలువైన పనులు పెండింగ్ లో ఉండగానే హడావుడిగా ప్రాజెక్ట్ ప్రారంభిం చడం, 11ముంపు గ్రామాలు ఖాళీ చేయించడం, 7వేల మంది ముంపు రైతుల కు రూ1500 కోట్ల వరకు చెల్లించాల్సి ఉండటం లాంటి ఘట్టాలన్నీ జగన్ ఆడిన డ్రామా వెనుక దాగిన ప్రధాన ఘట్టాలని టీడీపీ శాసనసభ్యుల ఏలూరి సాంబశివ రావు తెలిపారు.

***మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే మీకోసం...!***

రాష్ట్రబడ్జెట్ నుంచి వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి 100రూ.లు కూడా ఖర్చుపెట్టకుండానే సదరు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం పేరుతో నేడు జగన్ రెడ్డి ఆడిన డ్రామాలు చూశాక ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసులు నయవంచనకు, మోసానికి, నమ్మకద్రోహానికి ముఖ్యమంత్రి నిలువెత్తు నిదర్శనమని చెప్పుకుంటున్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాకు వరప్రదాయిని, 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 15లక్షల ప్రజలకు తాగునీరు అందించే గొప్ప ప్రాజెక్ట్... చంద్రబాబు మానసపుత్రిక వెలిగొం డ ప్రాజెక్ట్. 2014 నుంచి 2019వరకు నిరంతరాయంగా ప్రాజెక్ట్ పనులు జరిగేలా చంద్రబాబు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చిఉంటే వెలిగొండ 2020 నాటికే పూర్తయ్యేది, ప్రకాశంజిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండేవి. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లకాలం వృథా చేసి, చివరకు ఎన్నికల ముందు పూర్తికాని ప్రాజెక్ట్ ను ప్రారంభించడం నిజంగా ఆయన సిగ్గు పడాల్సిన విషయం. కుప్పంలో కూడా హంద్రీనీవా బ్రాంచ్ కాలువకు నీళ్లువదిలే సందర్భంలో కూడా ముఖ్యమంత్రి ఇలానే డ్రామాలు ఆడాడు. మరో 45రోజుల్లో జగన్ రెడ్డి...అతని ప్రభుత్వ డ్రామాలకు తెరపడుతుంది.

11 ముంపు గ్రామాల్లోని 7వేల మంది నిర్వాసిత రైతులకు రూ.1500కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆ సొమ్ముతో పాటు మొత్తం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ4వేల కోట్లు ఖర్చు అవుతుంది

పెద్దారవీడు, అర్థవీడు, మార్కాపురం మండలాల్లో 11ముంపు గ్రామాలున్నాయి. ఒక్కోరైతుకి రూ.12.50లక్షల చొప్పున 7,000 మంది రైతులకు రూ. 1500 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. జగన్ రెడ్డి హయాంలో ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.10వేలకోట్లకు పెరిగింది. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇంకా రూ.4వేలకోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వలెక్కలే చెబుతున్నాయి. రెండో సొరంగం వ్యాసార్థం తగ్గిం చిన జగన్ ప్రభుత్వం, ఫీడర్ కాలువ లైనింగ్ పనులు పూర్తి చేయలేదు. కొల్లం వాగు వద్ద హెడ్ రెగ్యులేటరీ వర్క్స్ పూర్తికాలేదు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మా ణంతో పాటు, వాటిపై నిర్మించాల్సిన వంతెనల పనులు ప్రారంభం కాలేదు. సొరంగం లోపల లైనింగ్ పని చేయడానికే ఇంకా ఏడాది సమయం పడుతుంది. యుద్ధప్రాతిపదికన పనులు చేస్తే మొత్తం ప్రాజెక్ట్ అంతా పూర్తికావడానికి సంవత్స రంన్నరకు పైగా సమయం పడుతుంది. నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.1500 కోట్లతో పాటు నిర్మాణానికే రూ.2,500కోట్లవరకు ఖర్చు అవుతుంది. ఈ రకంగా అసమగ్రంగా ఉన్న ప్రాజెక్ట్ ని అట్టహాసంగా ప్రారంభించడం జగన్ రెడ్డికే చెల్లింది.

4 ఏళ్ల 9నెలల పాటు వెలిగొండ ప్రాజెక్ట్ ముఖం చూడని జగన్ రెడ్డి, ఇప్పుడు హడావుడిగా పనులు పూర్తికాకుండానే ప్రాజెక్ట్ ప్రారంభించడం ఎన్నికల్లో లబ్ధి కోసమేనని ప్రజలకు అర్థమైంది గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోతే పట్టించుకోని ముఖ్యమంత్రి ప్రాజెక్టులు ప్రారంభిస్తుంటే పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలు ఫక్కున నవ్వుతున్నారు

గతంలో టీడీపీప్రభుత్వంలో ప్రాజెక్ట్ పనులు ప్రణాళికాబద్ధంగా జరిగాయి. తొలి సొరంగం తవ్వకం పనులు 2014 నాటికే 11 కిలోమీటర్లు పూర్తికాగా, కేవలం ఐదేళ్లలో అతిక్లిష్టమైన తవ్వకం పనుల్ని చంద్రబాబు 17 కిలోమీటర్లవరకు పూర్తి చేయించారు. హెడ్ రెగ్యులేటరీ వర్క్స్ ను పూర్తిస్థాయిలో చేయించారు. రెండో సొరంగం తవ్వకం పనుల్ని కూడా 3 కిలోమీటర్లవరకు పూర్తిచేయించారు. తర్వాత జగన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడటం...ఎక్కడిపనులు అక్కడి నిలిచిపోవడం జరిగింది. 4 ఏళ్ల 9నెలలపాటు ప్రాజెక్ట్ ముఖం చూడని ముఖ్యమంత్రి ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధికోసం ప్రకాశంజిల్లా ప్రజల్ని వంచించడానికి తూతూమంత్రంగా ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ లో 3గేట్లు కొట్టుకుపోతే పట్టించుకోని ముఖ్యమంత్రి, ఇప్పుడు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవాలు చేయడం హాస్యాస్పదం. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రకాశం జిల్లాకు నీరుఅందించే నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలోని 4.50లక్షల ఎకరాలు బీడుపడింది. పట్టిసీమ నీటిని సద్వినియోగం చేసుకోకపోవడంతో కొమ్మమూరు కాలువ కింద ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 3.50లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. జగన్ రెడ్డి ఇప్పటివరకు ప్రకాశం జిల్లాలో ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కూడా ప్రారంభించలేదు. మెట్టప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగపడే డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని జగన్ పూర్తిగా రద్దుచేశాడు. జగన్ పాలనలో ప్రకాశం జిల్లా రైతాంగానికి జరిగిన నష్టం జిల్లా చరిత్రలో ఎన్నడూ జరగలేదు. దేశానికి అన్నం పెట్టే రైతులకు సున్నం పెట్టడం జగన్ రెడ్డికి అవినీతితో అబ్బిన విద్య. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే వ్యవసాయరంగంపై జగన్ రెడ్డికి ఉన్న చిన్నచూపు దేశంలో మరే నాయకుడికి లేదు..భవిష్యత్ లో కూడా ఉండబోదు. రైతుల ప్రయోజనాలు పూర్తిగా విస్మరించిన జగన్ రెడ్డికి, అతని ప్రభుత్వానికి అదే రైతులు గట్టిగా బుద్ధిచెబుతారు.

## సచివాలయ సిబ్బందితో వైసీపీ రాజకీయాలు

● రాబోయే ఎన్నికల్లో గెలవాలని అక్రమాలకు పాల్పడుతోంది ● పోలింగ్ బూత్‌లో అవకతవకలు జరగకుండా చూడాలి ● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ● ప్రధాన ఎన్నికల అధికారికి రెండు లేఖలు

అమరావతి: సచివాలయం సిబ్బందితో వైసీపీ రాజకీయాలు చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార వైసీపీ రాబోయే ఎన్నికల్లో గెలవాలని అక్రమాలకు పాల్పడుతోందని, పోలింగ్ బూత్‌ల్లో అవకతవకలు జరగకుండా చూడాలని ప్రధాన ఎన్నికల అధికారికి బుధవారం నాడు అచ్చెన్నాయుడు రెండు లేఖలు రాశారు. ఏపీలో 3,005 సున్నితమైన పోలింగ్ బూత్‌లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. పోలింగ్ బూత్‌ల బయట, లోపల వీడియోగ్రఫీని ఏర్పాటు చేయడంతో పాటు మైక్రో అబ్జర్వర్లను నియమించాలని సూచించారు. శాంతిభద్రతలకు బాధ్యత వహించే పోలీసు అధికారుల ఫోన్ నంబర్లను తెలియజేయాలని అన్నారు.

ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. వెంకట రమణా రెడ్డిపై సీఈసీకి ఫిర్యాదు చేస్తూ ఎన్నికల అధికారికి అచ్చెన్నాయుడు మరో లేఖ రాశారు. సచివాలయం ఉద్యోగులతో రాజకీయ సమావేశాలు నిర్వహించి సీసీఏ నిబంధనలు అధిగమించారని చెప్పారు. వైసీపీకి మద్దతుగా సమావేశాలు నిర్వహిస్తూ ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారని లేఖలు రాశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న మీడియాపై దుర్భాషలాడి, వైసీపీకి అనుకూలంగా అతను చేసిన వీడియో క్లిప్పింగ్‌లను లేఖకు జత చేసి ఎన్నికల అధికారికి అచ్చెన్నాయుడు అందించారు.

## పంటల బీమాపై సర్కారు ధీమా : మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకం 'ప్రధానమంత్రి ఫసల్బీమా యోజన'లో రైతుల వాటాను తెలంగాణ ప్రభుత్వమే చెల్లించబోతోంది. దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతునేస్తం పథకంలో భాగంగా 2024 వర్షాకాలం నుంచి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు పండించే అన్ని పంటలకు ఇది వర్తిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఫసల్బీమా యోజన పథకంలో రాష్ట్ర రాయితీతోపాటు రైతల వాటా ప్రీమియాన్ని కూడా ప్రభుత్వమే భరించనుందన్నారు. పంట నష్టపోయిన సందర్భాల్లో పరిహారం చెల్లింపులు ఆలస్యంగా జరిగేవని, కొన్ని సందర్భాల్లో 2 నుంచి 3 సంవత్సరాల సమయం కూడా పట్టిందన్నారు. ఇకనుంచి అటువంటి సమస్య తలెత్తదని, క్రాపిక్, విండ్స్, ఎస్ టెక్ లాంటి టెక్నాలజీద్వారా శాటిలైట్ ఇమేజరీ అప్లికేషన్లు, డేటాను ఉపయోగించి పంట దిగుబడులను, పంట నష్టాలను తక్షణమే నిర్ధారిస్తారన్నారు. ఆ తర్వాత వెంటనే నగదు బదిలీ అవుతుందన్నారు. ప్రధానమంత్రి ఫసల్బీమా యోజన (పీఎంఎఫ్బీవై) పథకం 2016 నుంచి అమల్లోకి వచ్చింది. 2016 నుంచి 2020 వరకు రాష్ట్రంలో ఈ పథకం అమలైనప్పటికీ రైతులకు అనుకూలంగా లేదనే కారణంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం నుంచి బయటకు వచ్చింది. 2020 నుంచి తెలంగాణలో ఎటువంటి పంటల బీమా అమలవలేదు. ఏదో ఒక బీమా పథకం ఉంటే మంచిదనే భావన అందరి రైతుల్లో నెలకొంది. నాలుగు రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో చేరింది. వచ్చే పంటల కాలం నుంచి రైతులు బీమా పొందనున్నారు.

# కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం

- రైతులకు అండగా ప్రభుత్వం
- ఆన్ లైన్‌లో రైతు నేస్తంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కరువు వచ్చినా, ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయని, కలిసికట్టుగా కరువును ఎదుర్కుందామని సీఎం పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని , అందుకే అన్ని ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ ప్రాంతంలోని రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎండాకాలంలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరముందని, అందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, కమిషనర్ రఘునందనరావు, డైరెక్టర్ గోపి, రైతు సంఘాల ప్రతినదులు సుంకెట అన్వేష్ రెడ్డి, నల్లమాల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదిక లకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి నేరుగా రైతుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకుంటుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందిస్తుంది. ఆదర్శ రైతుల తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ లో చేపట్టిన ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కునే సమస్యలను దృూష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రైతులతో కలిసి మెలిసి భవిష్యత్ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, ఏ పంట వేయాలనేది మొదలు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునేంత వరకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.

రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం, ఐకేపీ సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నీ చేపడుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో దాదావు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి మిర్చీ పంటలకే పరిమితం కావద్దని రైతులకు సీఎం సూచించారు. ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, ఎక్కువ లాభాలు వచ్చేలా పంటలను ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దీంతో తమ సమస్యలను సమస్యలను ప్రభుత్వం దృూష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రస్తుతం 110 సెంటర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని చెప్పారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల భీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు వీలుగా పంటల బీమా పని చేస్తుందని చెప్పారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరువు వచ్చినా, వరద వచ్చినా నష్టపరిహారం అందుతుందని, రైతులు పెట్టిన పెట్టుబడి వారికి తిరిగి వస్తుందని అన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

## నేడు ఢిల్లీలో కీలక భేటీ

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులపై కసరత్తు
- హాజరుకానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అభ్యర్థుల పేర్ల ప్రకటనకు రంగం సిద్ధం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలపైన కాంగ్రెస్ గురి పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయం కొనసాగించాలని భావిస్తోంది. అందులో భాగంగా ఎంపీ అభ్యర్థుల ఎంపిక పైన ఫోకస్ చేసింది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. ఇప్పటికే ఎంపీ ప్రతిపాదిత అభ్యర్థుల జాబితా పార్టీ నాయకత్వానికి అందించారు. పార్టీ తొలి జాబితాలోనే తెలంగాణ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో భాగంగా 12 మంది పేర్లు ఖరారైనట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ నాయకత్వం బిగ్ టాస్క్ అప్పగించింది. తెలంగాణలోని 17 ఎంపీ స్థానల్లో మెజార్టీ స్థానాలను గెలవాలని నిర్దేశించింది. సీఎంగా,పీసీసీ చీఫ్ గా రేవంత్ కు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి.బీజేపీ ఈ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేసే 9 మంది అభ్యర్థుల పేర్లను తొలి జాబితాలోనే ప్రకటించింది.కాంగ్రెస్ తమ తొలి విడత జాబితాలోనే తెలంగాణలోని ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. ఈనెల 7వ తేదీ న గురువారం ఢిల్లీలో సమావేశం అనంతరం లోక్సభ అభ్యర్థులపై స్పష్టత రానున్నట్టు తెలుస్తోంది. ఏఐసీసీ ఆమోదంతో గురువారం సాయంత్రం లేదా శుక్రవారం కాంగ్రెస లోక్సభ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి.తెలంగాణలోని 17 స్థానాల్లో భాగంగా 16 స్థానాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను కాంగ్రెస్ స్క్రినింగ్ కమిటీ పరిశీలించింది. అందులో 12 మంది వరకు అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తొలి విడతలో 8 లేదా 9 మంది అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉంది. ఇప్పటికే కోస్గి సభలో సీఎం రేవంత్ మహబూబ్ నగర్ అభ్యర్థిగా వంశీచందర్ రెడ్డి పేరు ప్రకటించారు. ప్రతిపాదిత పేర్ల ప్రకారం కరీంనగర్- ప్రవీణ్ కుమార్ రెడ్డి, పెద్దపల్లి - గడ్డం వంశీ, నిజామాబాద్ - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జహీరాబాద్ - సురేశ్షెట్కార్, చేవెళ్ల - సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్ - బొంతు రామ్మోహన్ లేదా ఆయన సతీమణి పేర్లు పరిశీలనతో ఉన్నట్లు తెలుస్తోంది. నల్గొండ - జానారెడ్డి లేదా రఘువీర్ రెడ్డి లో ఒకరికి ఛాన్స్ దక్కనుంది. ఇక పార్టీలో మల్కాజ్ గిరి సీటును ఆశిస్తున్న వారి సంఖ్య భారీగా ఉంది. అక్కడ హీరో అల్లు అర్జున్ మామ శేఖర్ రెడ్డిని బరిలోకి దించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇదే విధంగా ఖమ్మం సీటు నుంచి అభ్యర్థి ఎంపిక సమస్యగా మారుతోంది. డిప్యూటీ సీఎం భట్టి భార్య నందిని, మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు ఎంపీ టికెట్ రేసులో ఉన్నారు. ఇదే సమయంలో ఖమ్మం నుంచి పోటీ చేయాలని పార్టీ అగ్రనేత రాహుల్ ను టీపీసీసీ కోరింది. ఆయన తన నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. దీంతో ఇప్పుడు రేవంత్ ఢిల్లీ పర్యటన సమయంలో ఖరారయ్యే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా పైన పార్టీలో ఉత్కంత కొనసాగుతోంది.

# 11న ఏపీకి తెలంగాణ ముఖ్యమంత్రి

- కార్మికులకు మద్దతుగా భారీ బహిరంగ సభ
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ యత్నాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు బాట



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఏపీలో ఎన్నికల రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. జగన్ ను ఓడించే లక్ష్యంతో టీడీపీ, జనసేన ఒక్కటయ్యాయి. బీజేపీ కలుస్తుందా లేదా అనేది ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత రానుంది. ఈ సమయంలోనే ఏపీలో కాంగ్రెస్ పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తోంది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల పీసీసీ సారధి గా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. షర్మిలతో పాటుగా ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల్లో రేవంత్ కు పార్టీ నాయకత్వం బాధ్యతలు అప్పగించింది. దీంతో, ఎన్నికల వేళ ఏపీలో రేవంత్ అడుగు పెడుతున్నారు.కాంగెస్ తిరిగి ఏపీలో బలోపేతం కావటం పైన ఫోకస్ చేసింది. అందులో భాగంగానే షర్మిలకు పీసీసీ పగ్గాలు అప్పగించారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేయటానికి పెద్ద సంఖ్యలో ఆశావాహులు దరఖాస్తు చేసారు. వీరి అభ్యర్థిత్వం పైన వచ్చే వారం నిర్ణయం తీసుకోనున్నారు. ఇదే సమయంలో ఏపీలో రాజధాని వ్యవహారం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ పైన మద్దతుగా నిలుస్తున్న కాంగ్రెస్ రాష్ట్రంలో వరుస సభలకు ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రత్యేక హోదా పైన కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకటించింది. ఇక, గుంటూరులో రాజధాని అమరావతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ఈ సభలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొంటారని పార్టీ నేతలు వెల్లడించారు.స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11న విశాఖలో బహరంగ సభ నిర్వహించనున్నారు. విశాఖ సభకు తెలంగాణ సీఎం రేవంత్ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రకటన చేసేలా నిర్ణయించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రేవంత్ తొలి సారి ఏపీకి వస్తున్నారు. రాజకీయ సభలో పాల్గొంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగే ఈ సభలో కేంద్రంతో పాటుగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలను టార్గెట్ చేసే అవకాశం ఉంది. దీంతో, టీడీపీ అధినేత చంద్రబాబు గురించి రేవంత్ ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారనేది రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. రేవంత్ పర్యటన ఖరారైందని పార్టీ నేతలు చెబుతున్నారు.

## మహిళల ఆలోచనల్లో మార్పు రావాలి

రాజకీయ నేతలు పి. విజయా రెడ్డి, వెన్నెల గద్దర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉమెన్ టుడే పబ్లికేషన్ ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్, చేతి ఎంబ్రాయిడరీ రామాయణం చిత్ర మాలిక ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ చిత్రకారిణి, సైకాలజిస్ట్ లలితా దాస్ గారు లలితం ఆర్ట్స పేరు తో చిత్రించిన పెయింటింగ్స్ మహిళా సమస్య లనే కాదు పరిష్కారాలు సూచించేలా ఉన్నాయి. ఆమె వేసిన చిత్రాలు సమాజానికి దిక్సూచి గా ఉన్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాజకీయ నాయకులు డాక్టర్ వెన్నెల, పి. విజయారెడ్డి అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారు ఎదుర్కొనే సమస్యలు ఎప్పటికప్పుడు రూపాంతరం చెందుతున్నాయి. వాటిని ఎదుర్కోవాలంటే మహిళలు సంఘటితం కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ కనుమూరి గారు చేతి ఎంబ్రాయిడరీ తో తయారు చేసిన రామాయణం చిత్ర మాలిక ఎంతగానో ఆకట్టుకుంది. ప్రతి రోజూ దాదావు పది గంటల పాటు కొన్ని నెలలుగా శ్రమించి అపర్ణ గారు రూపొందించిన 'రామాయణం' అబ్బుర పరిచింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లో ఆటో నడువుతూ జీవనం సాగిస్తున్న అరుణా ఆటోడ్రైవర్‌ను సన్మానించారు. ధైర్యంగా మహిళలు ముందడుగు వేయాలని ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న మహిళా కమిషన్ మాజీ సెక్రటరీ సరళ రాజ్యలక్ష్మి గారు, డాక్టర్ హరిణి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యశోద, రాజేశ్వరి కళ్యాణం, సూర్యకుమారి, అరుణా, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ళ సొంతింటి కల సాకారం

- ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఈ నెల 11న శ్రీకారం
- ఈ ఏడాది 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తుండగా ,ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. హామీలు ఇవ్వడమే కాదు, ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో అమలు చేయడమే ఇందిరమ్మ రాజ్యమని, ముఖ్యంగా పేదవాడికి సొంత ఇల్లు ఒక కల... అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే అని అన్నారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని, ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుందని విమర్శించారు. కానీ మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుధవారం అధికార యంత్రంగానికి దిశా నిర్దేశం చేశారు. మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మునిసిపల్ కమీషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరవు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.పేదవారి సొంతింటి కల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు సాకారం కాబోతున్నదని మంత్రిగారు సంతోషం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల మండలి బరిలో బీఆర్ఎస్

ఒకటి, రెండు రోజులలో అభ్యర్థి ఖరారు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: త్వరలో జరగ నున్న శాసనమండలి స్థానిక సంస్థల ఎన్నికల బరిలో భారత రాష్ట్ర సమితి పార్టీ దిగనున్నది. మరో ఒకటి , రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించేందుకు కసరత్తు ప్రారంభించింది. మొత్తం ఓట్లు 1445 మంది కాగా,బీఆర్ఎస్ తరవున పార్టీ బీ- ఫారం మీద గెలిచింది 1006 మంది అని పార్టీ నేతలు పేర్కొన్నారు.వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఅర్ఎస్ పార్టీ వారే ఉన్నారు. స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో గెలువు ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదే అనే అభిప్రాయం ఉంది పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలువు కోసం అందరం కలసికట్టుగా కృూషిచేద్దాం అంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఒక ప్రకటనలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిస్తూ అభ్యర్థిని అధిష్టానం వర్గం నిర్ణయిస్తుందని, ఎవరికి టికెట్ ఇచ్చినప్పటికీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.

# యాదగిరిగుట్టపై విచారణ జరుపుతాం

- బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గత ప్రభుత్వ పలు పథకాలు, పనులపై ఇప్పటికే విచారణ జరుగుతుండగా.. మరికొన్నింటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృూష్టిసారించింది. ఈ నేపథ్యంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.యాదగిరిగుట్ట నిర్మాణంపై విచారణ చేయిస్తామని స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల్లో ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చారని ప్రతిపక్ష నేతలు కామెంట్స్చేస్తున్నారని, కానీ, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్ప్రభుత్వంతో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆర్ఆర్ఆర్రోడ్డు నిర్మాణంలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా రహదారి నిర్మాణం ఉంటుందని అంచనా వేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని అభివృూద్ధి కార్యక్రమాలు ప్లాన్చేసుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం మొత్తం సంపదను దోచుకుని తిన్నదని బీఆర్ఎస్పై విమర్శలు చేశారు. గత ప్రభుత్వం 6 వేల స్కూల్స్మూసి వేసిందని మండిపడ్డారు. కానీ, కాంగ్రెస్ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వేశామని చెప్పుకొచ్చారు.నిరుద్యోగుల కోసం గ్రూప్1, డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు మంత్రి కోమటిరెడ్డి. పద్ధతి ప్రకారం ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయన్నారు. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. కాంగ్రెస్పార్టీ అత్యధిక లోక్సభ సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 13 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందన్నారు. రెండు అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్అధినేత కేసీఆర్రాలేదని ధ్వజమెత్తారు.

అలైన్మెంట్పై మార్పులు చేర్పులు ఉంటాయని తెలిపారు. యాదగిరి గుట్ట దేవస్థానం నిర్మాణంపై కూడా విచారణ చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్పార్టీ ఖాళీ అయిందని, ఆ పార్టీ వాళ్లే తమను అభినందిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్పార్టీ కార్యకర్తలు లోక్సభ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే ప్రజలు కచ్చితంగా గెలిపిస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

దూర ప్రాంతాలకు వెళ్లే వారికి

## టీఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దూర ప్రాంతాలకు వెళ్లే వారికి టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. పలు స్లీపర్ బస్సులలో 10 శాతం రాయితీని ప్రకటించింది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులలో బెర్తులపై 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ సర్వీసులు తిరిగే అన్ని మార్గాలలోనూ రాయితీ వర్తిస్తుందని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే డిస్కౌంట్ వర్తిస్తుంది.

సూర్య
విజయవాడ
గురువారం
7 మార్చి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

పోషకాహారం లోపమే బక్కచిక్కడానికి లేదా సావెక్కడానికి కారణంగా నిలుస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా ప్రజలు ఊబకాయ సమస్యల వలలో చిక్కారని, ప్రతి 8 మందిలో ఒక్కరు లావెక్కారని అర్థం అవుతున్నది. నాడు బక్కచిక్కిన బాల భారతం నేడు లావెక్కిన బాల భారతంగా అవతరిస్తుండడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. గత రెండు దశాబ్దాలుగా 2003–23 మధ్య నిర్వహించిన 21 అధ్యయనాల విశ్లేషణలను బట్టి భారత చిన్నారులు (3 – 18 ఏండ్ల వయస్సు) అధిక బరువు, స్థూలకాయ సమస్యలతో (చైల్డ్‌వుడ్ ఒబేసిటీ) బాధ పడితున్నారని, 2030 నాటికి ప్రపంచ స్థూలకాయ పిల్లల్లో 11 శాతం వరకు భారతీయ బాలలే ఉంటారని తెలుస్తున్నది. భారత్‌లోని మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు స్థూలకాయ సంక్షోభ వలలో చిక్కారని, రానున్న రోజుల్లో ఇది ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరించనుందని తెలుస్తున్నది. భారత్‌లోని స్థూలకాయ పిల్లల్లో అధికంగా బాలురు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల పిల్లలతో పోల్చితే ప్రైవేట్ పాఠశాలల పిల్లలు అధికంగా లావెక్కుతున్నారని తెలుస్తున్నది. ఉద్యోగ ఉపాధులు చేస్తున్న తల్లుల సంతానం అధిక శాతం బరువెక్కుతున్నారని, కుటుంబ పెద్దల ఆరోగ్య చరిత్ర కూడా స్థూలకాయానికి కారణం అవుతున్నది.

'ది లాన్సెట్' జర్నల్ ప్రచురించిన తాజా పరిశోధన వ్యాసం ప్రకారం భారత దేశ 5 – 19 ఏండ్ల బాలలు/టీన్స్ జనాభా 2022లో 12.5 మిలియన్ల వరకు పెరిగారని (7.3 మిలియన్ల బాలలు, 5.2 మిలియన్ల బాలికలు), 1990లో 0.4 మిలియన్ల వరకు మాత్రమే పెరిగారని తెలుస్తున్నది. 1990తో పోల్చితో 2022లో ఊబకాయ సమస్య నాలుగు రెట్లు వేగంగా పెరిగిందని తెలుస్తున్నది. 2022లో ప్రపంచవ్యాప్తంగా 159 మిలియన్ల బాలలు/టీన్స్ (65 మిలియన్ల బాలికలుబీ 94 మిలియన్ల బాలురు), 879 మిలియన్ల పెద్దలు

## ఊబకాయ ఊబిలో బాల భారతం

ఒబేసిటీ ఉచ్చులో పడ్డారని పేర్కొనబడింది. 1990లో 31 మిలియన్ల ఊబకాయ బాలలు మాత్రమే ఉండడం విశేషం. అండర్‌వెయిట్ బాలికల సంఖ్య 81 మిలియన్ల నుంచి 77 మిలియన్ల వరకు, బాలుర సంఖ్య 138 మిలియన్ల నుంచి 81 మిలియన్ల వరకు తగ్గడం గమనించారు. భారతంలో మహిళల ఊబకాయ రేటు 1990లో 1.2 శాతం ఉండగా 2022లో 9.8 శాతం వరకు పెరడం, పురుషుల్లో 0.5 శాతం నుంచి 5.4 శాతం వరకు పెరగడం గమనించగా, బాలికల్లో 0.1 శాతం (1990) నుంచి 3.1 శాతం (2022) వరకు, బాలురలో 0.1 శాతం(1990) నుంచి 3.9 శాతానికి(2022) పెరగడం గమనించారు. అదే విధం తక్కువ బరువు లేదా అండర్‌వెయిట్ సమస్య బాలికల్లో 10.3 నుంచి 8.2 శాతం వరకు, బాలురల్లో 16.7 నుంచి 10.8 శాతం వరకు తగ్గడం గమనించారు. 2022లో 44 మిలియన్ల మహిళలు, 26 మిలియన్ల పురుషులు లావెక్కారని తెలుస్తున్నది.

ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్న స్థూలకాయ రుగ్మతకు కారణాలుగా జన్య, జీవనశైలి ప్రవర్తన, పర్యావరణ, ఆర్థిక సామాజిక అంశాలు గుర్తించబడినవి. ప్రపంచవ్యాప్తంగా 380 మిలియన్ల బాలలు స్థూలకాయ రుగ్మతల వలలో పడ్డారని తెలుస్తున్నది. గత దశాబ్ద కాలంలో ఐదేళ్ల లోపు స్థూలకాయ/అధిక బరువు కలిగిన బాలల సంఖ్య 32 మిలియన్ల నుంచి 41 మిలియన్ల వరకు పెరిగినట్లు ఐరాస విశ్లేషించింది. భారతంలో ఒక వైపు పోషకాహారలోపం, మరగుజ్జు సమస్య (స్టంటింగ్), తక్కువ బరువు ఉండడం (వేస్టింగ్), సూక్ష్మపోషకాల లోపం వెంటాడుతుండగా మరో వైపు అధిక/మధ్య ఆదాయ కుటుంబాలకు చెందిన పిల్లలు అధిక బరువు లేదా స్థూలకాయ రుగ్మతతో బాధ పడుతున్నారని తెలుస్తున్నది. గ్రామీణ బాలలతో పోల్చితే పట్టణాలకు చెందిన పిల్లలు స్థూలకాయులుగా ఎదుగుతున్నారని స్పష్టం అవుతున్నది. 2016 అధ్యయనం ప్రకారం 5 – 9 ఏండ్ల భారత బాలల్లో 9 శాతం వరకు స్థూలకాయాలు ఉన్నట్లు తేలడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఢిల్లీ నగర పాఠశాలల బాలల్లో 22.8 శాతం, మహారాష్ట్ర విద్యార్థినీవిద్యార్థుల్లో 13.6 శాతం స్థూలకాయులు ఉన్నట్లు విధితో అవుతున్నది. మెట్రో నగరాల పిల్లలు అధికంగా లావెక్కుతున్నారని, వివిధ రాష్ట్రాల బాలలు 3 నుంచి 23 శాతం వరకు బరువెక్కుతున్నట్లు తేలింది. ప్రతి రోజు 2 గంటల కన్న అధిక సమయం టీవీ చూసే అలవాటు ఉన్న పిల్లలు అధిక బరువు రుగ్మతల సమస్యలతో సతమతం అవుతున్నారని విశ్లేషించారు.

శీతలపానీయాలు, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, బేకరీ ఫుడ్స్, అధికంగా పండ్ల రసాలు తాగడం, మితిమీరిన తీపి పదార్థాలు తీసుకోవడం, పొటాటో లాంటి గడ్డలను పరిమితంగా తీసుకోవడం, మాంసాహారం తగ్గించడం, గంటల తరబడి కూర్చొని టివీలు చూడడం, ప్యాకేజ్ ఫుడ్స్ లాగించడం, ఫ్రై చేసిన ఆహారాన్ని మితిమీరి తినడం, లాంటి అసాధారణ అలవాట్లతో శారీరక బరువు పెరగడం లాంటి కారణాలతో ఒబేసిటీ రుగ్మతగా మారడం జరుగుతుంది. స్థూలకాయ సమస్యలఫలితంగా అధిక బిపీ, టైప్–2 డయాబెటిస్, అధిక కొలెస్టరాల్, ఆర్థోపెడిక్ అనారోగ్యాలు, కాలేయ వ్యాధులు, అస్తమా, హృదయ సంబంధ అనారోగ్యాలు, పునరుత్పత్తి సమస్యలు, నిద్రలేమి సమస్యలు, జెనెటిక్ సమస్యలు, పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, మానసిక రుగ్మతలు, సమాజ ఏవగింపులు, మానసిక ఒత్తిడి, అసాధారణ రక్త లిపిడ్స్ లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. స్థూలకాయ సమస్యలను ఎదిరించడానికి వైద్యుల సూచనల మేరకు తక్కువ కాలరీల పీచు పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, జీవనశైలిని మార్చుకోవడం, టివీ/కంప్యూటర్/ల్యాబ్‌టాప్/స్మార్ట్ ఫోన్ ముందు కూర్చొని తినడం లేదా కూర్చోవడాన్ని నిరోధించడం, జంక్/ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండడం, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ తీసుకోవడం, శీతల పానీయాలకు మంగళం పలకడం, చక్కరలు కలిగిన ఆహారాలను మితంగా తీసుకోవడం, అవుట్‌డోర్ క్రీడలు ఆడడం, కూరగాయలు తీసుకోవడం, చేపల కూర తినడం, చిక్కుడు గింజల ఆహారం తినడం, ఆలివ్ ఆయిల్ లాంటి ప్లాంట్ ఆయిల్స్ వాడడం, ఇంట్లో చేసిన వంటలను మాత్రమే తినడం, పలు సార్లు కొద్ది కొద్దిగా తినడం, బ్రేక్‌ఫాస్ట్ ఎక్కువగా తీసుకోవడం, రాత్రి భోజనం పూర్తిగా తగ్గించడం లేదా తేలికైన ఆహారం తీసుకోవడం లాంటి దినచర్యలు అధిక బరువును/కొవ్వును కరిగిస్తాయి.

శారీరక కదలికలు లేని జీవనశైలిని వీడి, చురుకైన దినచర్యలతో పూర్తి అవగాహన కలిగిన పౌరులు/తల్లితండ్రులుగా మన పిల్లలను ఆరోగ్యకర క్రమశిక్షణాయుత అలవాట్లను నేర్పించి రేపటి పౌర సమాజాన్ని సన్మార్గంలో నిడిపిస్తూ తెలివైన స్మార్ట్ ఆహారపు అలవాట్లతో భారత బాలలను భావిభారత పౌరులుగా ఎదగనిద్దాం, ఊబకాయ భూతాన్ని భారత పొలిమేరలు దాటిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ప్రజాస్వామ్యాన్ని పరిమళించిన తీర్పు

■ పాలకుల పాపం వ్యవస్థకు శాపం ■ చక్రబంధంలో బుద్ధి జీవులు, రాజకీయ విశ్లేషకులు, కవులు, కళాకారులు, మేధావులు ■ ఆమ్నేస్టి ఇంటర్నేషనల్ సూచనలు సైతం బిగదుడితే ■ ప్రజాస్వామిక వాదుల వేదన అరణ్య రోదన ■ అత్యున్నత న్యాయస్థానం తీర్పు గుణపాఠంగా మారేనా!

సి.హెచ్ . రమణాచారి
9989863039



ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబుతో పాటు మహేష్ టిర్కి, ఏం.కేశవ్ దత్త, ప్రశాంత్ రాహి, విజయ్ నాన్ టిర్కి లను నిర్దోషులుగా గుర్తించి వెంటనే విడుదల చేయాలని బాంబే హైకోర్టు నాగపూర్ బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ వినయ్ జోషి, వాల్మీకి ఎస్సే మేనేజె లు సంచలనాత్మక తీర్పు ప్రజాస్వామ్యాన్ని పరిధమిల్ల చేసింది. కాగా ఇదే కేసులో ముద్దాయిగా ఉన్న పాండు పోరా నురాటే ఆగస్టు 2022 సంవత్సరంలోనే మరణించడం అత్యంత బాధాకరం. 2014 సంవత్సరంలో మోపబడిన ఈ కేసులో,గడ్చిరోలి సెషన్స్ కోర్టు మార్చి,2017న ప్రొఫెసర్ సాయిబాబుతో సహా ఆరుగురుని ముద్దాయిలుగా గుర్తించి జీవిత ఖైదు విధించింది. 90% శాతం వికలాంగుడు, పలు రకాల జబ్బులతో,తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్న ప్రొఫెసర్ సాయిబాబాను విడుదల చేయాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చేసిన సూచనలను పాలకులు పట్టించుకోక పోవడం అత్యంత విచారకరం.దేశంలో అధికారంలో ఉన్నవారు తమ రాజకీయ ప్రత్యర్థులను, రాజకీయ విశ్లేశకులను , విమర్శకులను అక్రమకేసులతో వేధించడం, జైలుపాలు చేయడం సాధారణం అయిపోయింది లిచంపాలనుకున్న కుక్కను పిచ్చికుక్క అని పేరు పెడితే ప్రజా ఆమోదం ఉంటుందన్నట్లులి,ప్రత్యర్థులకు నిషేధిత సంస్థల సంబంధాలు ఉన్నాయన్న పేరుతో వేధింపులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా మావోయిస్టులతో సంబంధాల పేరుతో బుద్ధి జీవులను, రాజకీయ విశ్లేషకులను, కవులను, కళాకారులు,మేధావులను అక్రమ కేసులతో ఇరికించి వేధింపులకు గురి చేయడం పాలకులకు ఆనవాయితీగా మారింది. తమ రాజకీయ ప్రత్యర్థులపైన కూడా అక్రమ కేసులుమోపి , పౌర సమాజంలో భయాందోళన రేకెత్తించే ప్రక్రియ చాలా కాలంగా కొనసాగుతుంది. చట్టాలలో ఉన్న లొసుగులనుఉపయో గించుకుని, వ్యక్తులను టార్గెట్ చేసి ఎలాంటి సాక్షాలు, రుజువులు లేకుండానే ఏళ్ల తరబడి జైల్లోని నిర్బంధించడం సర్వసాధారణమైంది. పాలకులు తీసుకొస్తున్న, పదులు పెడుతున్న లినల్ల చట్టాలు,పౌరసమాజానికి ఇబ్బందికరంగా, పాలకులకు తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. అయినా పాలకులు బరితెగించి ఎలాంటి దుర్మార్గానికైనా ఒడి కట్టడం చూస్తుంటే, ప్రస్తుత పరిస్థితి అప్రకటిత ఎమర్జెన్సీని తలపింప చేస్తున్నది వాస్తవం.

పొఫెసర్ జి.ఎన్. సాయిబాబాను లిఅండా సెల్లోలి నిర్బంధించి,సరైన సదుపాయాలు లేకుండా వైద్యం అందించకుండ, సహాయకుడ్ని ఏర్పాటు చేయకుండ, అనేక ఇబ్బందులకు గురి చేశారు. విపరీతమైన చలిని, విపరీతమైన ఉష్ణోగ్రతను తట్టుకొని లిచావు నిరాకరిస్తున్నానన్న ప్రొఫెసర్ సాయిబాబులి ను బాంబే హైకోర్టు 2022 లోనే నిర్దోషిగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేయగా తిరిగి విచారించమని బాంబే హైకోర్టును ఆదేశించింది. ఆనాటి నుండి విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో ఉన్న వారందరినీ తాజాగా నిర్దోషులుగా ప్రకటించి వెంటనే విడుదల చేయాలని ఆదేశించడం హర్షించదగ్గ విషయం. కాకపోతే ఇన్నేళ్లు అక్రమ నిర్బంధంలో,ఇబ్బందుల్లో జీవించిన సాయిబాబు ఆత్మ నిర్భరత స్లాఘ నియమైనది. జైళ్లలో నిర్బంధ సమయంలో నిందితులుగా ఉన్నవారు ,కోల్పోయిన జీవితాన్ని, విలువైన కాలాన్ని, కుటుంబ సభ్యులు పొందిన ఆవేదనకు మూల్యం ఎవరు చెల్లించాలి. ముఖ్యంగా సాయిబాబు సహచరి వసంత, కూతురు, బాధ్యత కుటుంబ సభ్యులు పొందిన మనోవేదన వెల కట్టలేనిది. అక్రమంగా మోపబడిన కేసును కొట్టివేసి విడుదల చేయడానికి ఆహ్వానిద్దాం. ఆమనెస్టీ ఇంటర్నేషనల్ సూచనలు కూడ పాటించని వ్యవస్థను ఎలా అర్థం చేసుకోవాలి. గడ్చిరోలి కేసు విషయంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పు పాలకుల కుట్రలకు, అప్రజా స్వామిక చర్యలకు చంపపెట్టుగా భావించక తప్పదు.

ప్రభుత్వాలు ఇప్పటికైనా, ఈ తీర్పును గుణపాఠంగా తీసుకొని పౌర ప్రజాస్వామ్యవాదుల పైన అక్రమంగా మోపిన కేసులను బేషరతుగా ఉపసంహారించు హించుకోవాలని డిమాండ్ చేయాలి. బ్రిటిష్ కాలం నాటి నల్ల చట్టాలను, మరింత పదును పెట్టి అమలుపరుస్తున్న పాలకుల విధానాలను పౌర సమాజం ఎండగట్టాలి . లిఉపా లాంటి క్రూర చట్టాలను వెంటనే రద్దు చేయాలనేలి నినాదంతో ఉద్యమించాలి . కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపా చట్టాన్ని ప్రవేశపెట్టిన హెూం శాఖామంత్రి చిదంబరానికి కూడ, దాని బారిన పడ్డాకే దాని క్రూరత్వాన్ని అర్థం అయ్యిందన్న విషయం గమనంలోకి తీసుకోవాలి. అధికారంలో రాజకీయ పార్టీలు మారుతున్నాయి తప్ప ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ముందడుగు పడడం లేదు. లిప్రశ్నించే గొంతుకలపై క్రూర చట్టాల కత్తులు వేలాడుతున్నంత కాలం ప్రజాస్వామ్యం అపహస్యంలి అవుతూనే ఉంటుంది. మీ తీర్పును మీరు గుర్తించండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండిలి. భీమా కోరేగాం కేసుతో సహా ఇప్పటికే దేశవ్యాప్తంగా క్రూర చట్టాల అమలుతో, నిర్బంధంలో ఉన్న వారందరరిని తక్షణమే విడుదల చేయాలనే డిమాండ్‌తో జాతీయస్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టి పోరాడటం, పౌర

## తెలుగు రాష్ట్రాల నుండి ఓబీసీలు సిఎంలు కాలేదు?

■ కులాల, సామాజిక, ఆర్థిక సర్వే లతో ఒరిగింది శూన్యం ■ ఓబీసీ కుల గణన చేస్తానని హామీ ఇచ్చి వెనక్కి తగ్గిన బిజేపి ■ 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ సరే... 50 శాతం రిజర్వేషన్ నిబంధనలు సడలించరా? ■ ఓబీసీలకు వారి జనాభా నిష్పత్తిలో సీట్లు ఇవ్వని పార్టీలు ■ భూసంస్కరణల అమలు వైఫల్యం వల్లే కొత్త సమస్యలు

టి. చిరంజీవులు (ఐఏఎస్ రిటైర్డ్)
98490 58266

(నిన్నటి సంచిక తరువాయి)

5. జాతీయ పార్టీల వివక్ష: సుమారు 50 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన జాతీయ పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఓబీసీని ముఖ్యమంత్రి చేయడానికి పుష్కలంగా అవకాశం ఉండే, వాళ్ళు ఒక దళితున్ని ముఖ్యమంత్రిని చేసారు కానీ ఓబీసీ ని ముఖ్యమంత్రి చేయలేదు. ఓబీసీలకు ఆ సోయి లేని సమయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ, పి.శివశంకర్, జి. రాజారాం, సర్దార్ మల్లికార్జున్ గౌడ్ వంటి ఎందరో ఓబీసీ నాయకులు ముఖ్యమంత్రులు కావడానికి వంద శాతం అర్హులైన వారు ఉన్నారు. రెండుసార్లు కొండా లక్ష్మణ్ బాపుజీ పేరును ముఖ్యమంత్రి పదవికి పరిశీలించినా అగ్రకుల రాజకీయాల కారణంగా ఇవ్వడానికి నిరాకరించారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాలు మినహా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయంలో కూడా ఇదే నిజం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదే విధమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరియు అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఓబీసీలు చవిచూశారు.ఆంధ్ర ప్రాంతంలో కూడా ఓబీసీ కులాల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న, శ్రీ ప్రగడ కోటయ్య వంటి మరెందరో పేరొందిన ఓబీసీ నాయకులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కాలేకపోయారు.

ఈ అణగారిన కులాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయన్యాయం మరియు సమానమైన, సమ్మిళిత సమాజాన్ని సృష్టించడం కోసం రాజ్యాంగపరమైన బాధ్యతను నెరవేర్చడానికి వెంటనే సమగ్ర కుల గణనతో కూడిన జనాభా గణన అవసరం. అందువలన పార్లమెంట్‌లో బిసిల గళం వినిపించకుండా కావలసినంతమంది బిసి ఎంపిలు లేరు. అన్ని జాతీయ రాజకీయ పార్టీలు ఓబీసీ సమస్యల పట్ల ఉదాసీనతతో ఉన్నాయి మరియు రాజకీయ పార్టీలు తీసుకుం టున్న నిర్ణయాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఓబీసీల ప్రయోజ నాలకు కొట్టుతున్నాయి. కుల ఆధారిత సమగ్ర జనాభా గణనను నిర్వహిం చేందుకు వారు విముఖత చూపుతున్నారు. కనీసం ఇప్పుడు అయినా ఓబీసీ జనాభా గణన కోసం ప్రత్యేక చట్టాన్ని ఆమోదించాలి లేదా షెడ్యూల్ క్యాస్ట్ మరియు షెడ్యూల్ ట్రైబ్స్ లతో సమానంగా ఓబీసీల లెక్కింపు కొరకు నిబంధనలను రూపొందించడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. ఓబీసీలకు వారి జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించబడాలి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒకప్పుడు బహుజనుల అభివృద్ధికి రాజకీయ అధికారమే ప్రధానమని చెప్పారు. ఓబీసీ కులాలు తమ జనాభా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడాలి. ఈ దేశ



పాలనలో పాల్గొనడం ఓబీసీల చట్టబద్ధమైన హక్కు తమ విధిరాతను తామే తిరగ రాసుకోవాలి

తెలంగాణలో గత 76 ఏళ్లలో 10 నుంచి 15 ఏళ్ల విరామంతో ఒక దాని తర్వాత ఒకటి అనేక ప్రజా ఉద్యమాలు వచ్చాయి. సమాజంలో అన్యాయాలు జరుగుతున్నప్పుడు తెలంగాణ ప్రజానీకం మౌనంగా ఉండదు. ఓబీసీలకు సామాజిక న్యాయం అందడం మినహా ఈ ఆందోళనల ద్వారా అనేక డిమాండ్లు సాధించగలిగారు. రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, విద్యా రంగాల్లో తమ తమ న్యాయమైన వాటా కోసం ఓబీసీలందరు ఏకమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.

తెలంగాణలోని ఓబీసీలు బీహార్, ఉత్తర ప్రదేశ్ మరియు తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుండి ప్రేరణ పొంది వారి స్వంత రాజకీయ పార్టీ/పార్టీలను ఏర్పాటు చేసుకోవడానికి వెనుకాడకూడదు. నిర్ణయాత్మక శక్తిగా మారడానికి వారిని ఏకం చేసి ఓబీసీ కులాలలో చైతన్యాన్ని పెంపొందించాలి. వారిని ఏకం చేయాలి అప్పుడే వారు రాష్ట్రానికి ముఖ్యమంత్రులు అవుతారు. బిసీలు బానిస మనస్థత్వాన్ని విడనాడాలి. అప్పుడే వారు ఈ దాస్యశృంఖలాలు చేదించి గర్వంగా జీవించగలరు. అప్పుడు మాత్రమే ఇతర రాజకీయ పార్టీలు వివిధ ప్రోత్సాహకాలు / పదవులను అందించడానికి కి వారి వద్దకు క్యూ కడతాయి. వికసిత భారత్ కల నిజం అవుతుంది. ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుంది.

## ఐక్య రాజ్య సమితి వ్యవహారశైలిపై భారత్ ఆక్షేపణ


■ అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడడానికి సమితి ఏర్పాటు ■ ఆర్థిక, సామాజిక , మానవతా సమస్యలపై దేశాల నడుమ సహకారానికి యత్నం ■ సమితి లో 193 సభ్య దేశాలకు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం ■ "ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయ సూత్రం" ప్రకారం శాశ్వత సభ్యత్వం ■ వార్షిక సమావేశంలో ఏడాది కాల పరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థి ఎన్నిక ■ ప్రపంచంలో ఐదవ ఆర్థిక దేశంగా భారత్ ఎదగడాన్ని ఓర్వలేని చైనా

యేచన్ చంద్ర శేఖర్
8885050822

(నిన్నటి సంచిక తరువాయి)

2025లో జరుగనున్న ఐక్య రాజ్య సమితి 80వ వార్షికోత్సవాలను వేదికగా చేసుకుని సంస్కరణల ఆచరణ కోసం నిర్దిష్ట చర్యలు రూపొందించేలా + 4 దేశాలు అంతర్–ప్రభుత్వ చర్చలను వినియోగిం చుకోవాలని కమికావా అన్నారు. కమికావా యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్‌తో కూడా సమావేశమై ఇతర సమస్యలతో పాటు ఐక్య రాజ్య సమితిలో చేపట్టాల్సిన సంస్కరణలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. "భూమిపై అత్యధిక జనాభా కలిగిన దేశమైనప్పటికీ, భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత స్థానం లేకపోవడం అసంబద్ధం" "ఏదో ఒక సమయంలో, ఐక్య రాజ్య సమితి సంస్థల పునర్విమర్శ అవసరం. అయితే సమస్య ఏమిటంటే, అధిక శక్తి ఉన్నవారు అది చేయరు మరియు వారి శక్తిని వదులుకోవడానికి ముందుకు రారు" అని ఐక్య రాజ్య సమితి లో భారత్ కు శాశ్వత సభ్యత్వం పై టెస్లా ఎలక్ట్రిక్ కార్స్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) ల అధినేత, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ ఎక్స్ (ట్విట్టర్) లో పేర్కొనడం గమనార్హం.

**మోకాలడ్డుతున్న చైనా:**




భద్రతా మండలి శాశ్వత సభ్యుల సంఖ్య 1965 నుండి నేటి వరకు విస్తరించబడక పోగా మన దేశ ప్రయత్నాలకు చైనా ఎప్పటికప్పుడు మొకాలడ్డుతోంది. అణుశక్తిగా విస్తరిస్తున్న భారత్‌కు శాశ్వత సభ్యత్వం ద్వారా ఉపఖండంలో భౌగోళిక రాజకీయాలలో లబ్ది చేకూరుతుందని చైనా మరియు దాని మిత్రదేశమైన పాకిస్తాన్ లు భావించడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనా కల్లోలం తరువాత కూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచిత వ్యాక్సిన్ మరియు అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థిక ప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేక పోతోంది. అయితే, ప్రపంచ శాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతర దేశాలపై దండెత్తని శాంతికాముకమైన భారతదేశానికి ఐక్య రాజ్య సమితి యొక్క భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమే కాక ఐక్య రాజ్య సమితి గౌరవాన్ని కూడా ఇనుమడింపచేస్తుంది.

## ఆంధ్రప్రదేశ్‌ని అమ్మకానికి పెట్టేసారా?

■ విదేశీ సంస్థలు ఏవైనా రెడీ అంటే సిద్ధమనేలా ఏపీ సర్కారు ■ విశృంఖలంగా సర్కారు ఆర్థిక అరాచకత్వం ■ ఆర్బీఐ నుంచి తెచ్చే వేలకోట్లు అప్పులు ■ గ్యారంటీల నిబంధనను 180 శాతానికి పెంచిన వైనం ■ ఇప్పటికే తాగుబోతులను సైతం తాకట్టు పెట్టేసిన వైనం

నీరుకొండ ప్రసాద్
9849625610

విషయంలో మంచిపేరున్న ఆంధ్రప్రదేశ్ ను అధఃపాతాళానికి నెట్టింది జగన్ ప్రభుత్వం.ఏ ప్రభుత్వం అయినా అప్పులు తేవడం సహజం.కానీ ఇంత బరితెగించి ఘోరాతి,ఘోరంగా సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తేవడం అత్యంత దారుణం.ఈ విధంగా అప్పులు తేవడం ఎక్కడా,ఎన్నడూ చూడలేదని ఆర్థిక నిపుణులు ఆచ్చర్య పోతున్నారు. జగన్ తన ఆర్థిక అరాచకత్వాన్ని విశృంఖలంగా ప్రదర్శించారు. అనధికారంగా అప్పులు తెచ్చేందుకు రెవెన్యూ రాబడిలో 90 శాతం వున్నగ్యారంటీల నిబంధనను 180 శాతానికి పెంచారు.కొత్త,కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు.ఆర్బీఐ నుంచి తెచ్చే వేలకోట్లు అప్పులు కాకుండా కార్పొరేషన్లు, బ్యా%శీ%కుల నుంచి తెచ్చున్న అప్పులు కూడా సరిపోక చివరికి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి రూ.370 కోట్ల అప్పు తేవడం జగన్ దిగజారుడు పరిపాలనకు నిదర్శనం .రాష్ట్ర పరిపాలనా భవనాలు అయిన సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పు తేవడం అంటే జగన్ ప్రభుత్వం ఎంత నగ్నంగా పరిపాలన తాకట్టు పెట్టి రూ 48 వేల కోట్లు,అప్పుతెచ్చిన జగన్ ప్రభుత్వం ఇప్పుడు ఆఫ్టరల్ రూ 370 కోట్ల కోసం అమరావతిలోని సచివాలయ సముదాయాన్ని హెచ్ డీ ఎఫ్ సి బ్యా%శీ%క్ కు కుదువ పెట్టి రాష్ట్ర పరువును గంగలో కలిపారు.తాజాగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ %ళి%ఏపీఎండీసీ%ri% ఆదాయాన్ని తాకట్టుపెట్టే రూ. 7వేల కోట్లు అప్పు తెచ్చారు. తాను కూర్చొని పరిపాలన చేసే భవనాలను తాకట్టు పెట్టి అప్పు తేవడానికి జగన్ రెడ్డికి సిగ్గు అనిపించలేదా?ఇది ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే.ఇప్పటి వరకు వున్న ఆంధ్రప్రదేశ్ బ్రా%శీ%డ్ ను బజారున పడేసారు. సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తెచ్చిపాలన చేస్తున్న రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఎవరన్నా ముందుకు వస్తారా?ఏకంగా సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తెచ్చారన్న వార్త విన్న ప్రజలు షాక్ గురి అయ్యారు. మరో సారి అధికారం ఇస్తే ఆంధ్రప్రదేశ్ ను అమ్మెయ్యడం ఖాయమని ప్రజలు గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్ ను వట్టిపోయేలా చేసిన జగన్మోహన్ రెడ్డి ఏలుబడిని సమీక్షించుకొని ఆ మే–రకు అంతిమ నిర్ణయం తీసుకోవాల్సింది విజ్ఞత కలిగిన ప్రజానీకమే.

ఆంధ్రప్రదేశ్ కూడా శ్రీలంక వలే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోబోతుందని ప్రతిపక్షాలు,మీడియా,ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తే ఎదురు దాడి చేసిన ముఖ్యమంత్రి,వైసిపి నాయకులు సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడం పై ఏం సమాధానం చెబుతారు?శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినా కానీ పాలనా భవనాలను మాత్రం తాకట్టు పెట్టలేదు.రాష్ట్రాన్ని 1956 నుండి అనేక మంది ముఖ్యమంత్రులు పరిపాలించారు.కానీ ఏ ముఖ్యమంత్రి ఇంత బరితెగించి సచివాలయాన్నితాకట్టు పెట్టి అప్పు తెచ్చిన దాఖలాలు లేవు.అమరావతి పైకాల కూట విషం విరజిమ్మిన జగన్ రెడ్డి అమరావతిలో నిర్మించిన సచివాలయాన్ని ఎలా తాకట్టు పెడతారు?చంద్రబాబు పై అక్కసు వేళ్ళ గ్రక్కేజగన్ రెడ్డి చంద్రబాబు కట్టించిన భవనాలను తాకట్టు పెట్టి అప్పు తేవడానికి సిగ్గు అనిపించలేదా?జగన్మోహన్ రెడ్డి తానూ నిర్మించుకున్నఅనేక రాజప్రసాదాలను తాకట్టు పెట్టవచ్చు కదా?ఒక ప్రక్కన రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పడిపోతుంటే, మరో పక్క జగన్ ఆదాయం ఎందుకు పెరుగుతుందో ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన భవన సముదాయాన్ని తాకట్టు పెట్టి రూ 370 కోట్లు అప్పు తేవడం దారుణం .రాష్ట్ర బడ్జెట్ రూ.2.86 లక్షల కోట్లు. కానీ, కేవలం రూ.370 కోట్ల కోసం ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రధాన వేదిక అయిన సచివాలయాన్ని తాకట్టు పెట్టడం పై ప్రజా న్యాయస్థానమే సరైన తీర్పు ఇవ్వాలి. ప్రజల ఆస్తులు, సంపదను తాకట్టు పెట్టి అప్పులు తేవడం జగన్ కి కొత్తే కాదు. చివరికి రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకుంటే తప్ప పూట గడవని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకు రావడం పై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలి.అమరావతిలో ఒక్క ఇటుక కూడా పడలేదు. అది ఎడారి, శ్మశానం అని దుష్ప్రచారం చేయించిన జగన్ రెడ్డి ఆ ఎడారి,శ్మశానాన్ని వదలకుండా తాకట్టు పెట్టి అప్పు తేవడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.

ఒక వైపు అప్పులు,రెవెన్యూ లోటు అంచనాలు

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కదలిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు గత ఏడాది అక్టోబర్ 21వ తేదీన కుంగిపోయాయని, ఈ విషయాలను ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి వివరించామని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు సచివాలయంలో నిపుణుల కమిటీకి కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తాము కోరిన వెంటనే జలశక్తి శాఖ కమిటీ వేసి పరిశీలనకు పంపినందుకు హర్షం వ్యక్తం చేశారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయిన అంశంలో పునరుద్ధరణకు చేయాల్సిన అంశంలో ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.కమిటీ సలహాలను పాటించి మేడిగడ్డను తిరిగి ఉపయోగంలోకి తెస్తామని అన్నారు. రాష్ట్రానికి ఎన్డీఎస్ఏ టీం వచ్చిందని చెప్పారు. మూడు రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫీల్డ్ వర్క్ చేయనుందని చెప్పారు. ఎన్డీఎస్ఏ టీంకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్, కాళేశ్వరం అవినీతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత్ర ఉందని అన్నారు. కాంగ్రెస్ విచారణ చేయడం కాదని, మేడిగడ్డ విషయంలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్డీఎస్ఏ కమిటీకి నాలుగు నెలల టైం ఉందని చెప్పారు. వీలైనంత త్వరగా తాత్కాలిక నివేదిక అడుగుతున్నామని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ మా ప్రభుత్వం పై విచిత్రమైన ఆరోపణలు చేశారు.పదేళ్లు భారత రాష్ట్ర సమితి తో బీజేపీ అలయ్ బలయ్ చేసుకున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కాళేశ్వరలో అవినీతి జరిగింది అనడం అతిశయోక్తి.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వేల కోట్లు లోన్స్ ఇప్పించి...ఇప్పుడు అవినీతి అనడం అచ్చర్యంగా ఉంది.మోడీ మాటల్లో నిజం లేదు...పదేళ్లు ప్రధాని గా ఉండి ఇప్పుడు అభివృద్ధి శంకుస్థాపనలు చేస్తున్నారు.



# నీటి అడుగున మెట్రో..

● టన్నెల్‌ను ప్రారంభించి ప్రయాణించిన మోడీ ● విద్యార్థులతో కలిసి ప్రయాణం

కోల్కతా: భారత్లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్కతా లో నిర్మించిన తొలి అండర్వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్ప్లనేడ్ నుంచి హావ్డా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని వెళ్లారు.

ప్రధాని వెంట భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు మెట్రో ప్రాజెక్టులను మోదీ నేడు ప్రారంభించారు.

దేశంలో తొలిసారి 1984లోనే మెట్రో సేవలు మొదలైంది కోల్కతా నగరంలోనే. తాజాగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులతోనూ మరో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కోల్కతా ఈస్ట్ – వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదావు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. కోల్కతా ఈస్ట్ – వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా.. 10.8 కి.మీ. భూగర్భంలో ఉంటుంది. ఇందులో హావ్డా మైదాన్ నుంచి ఎస్ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కి.మీ.ల మేర ఉన్న లైనులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని 45 సెకన్లలో దాటే మెట్రోరైలు కోల్కతా ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది.



ఈస్ట్–వెస్ట్ మెట్రో కారిడార్కు ఫిబ్రవరి 2009లో పునాది పడింది. అండర్ వాటర్ మార్గం నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. ప్రకృతి విపత్తుల్ని సైతం తట్టుకునేలా ఈ కారిడార్ను బ్రిటన్కు చెందిన పలు ప్రఖ్యాత సంస్థల సహకారంతో నిర్మించారు. ప్రస్తుతం హావ్డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గరిష్ఠంగా 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది.

## సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల్లో
# బైడెన్, ట్రంప్ హవా

● అమెరికాలో అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం 15 రాష్ట్రాల్లో ప్రైమరీలు ● రిపబ్లికన్ పార్టీలో ట్రంప్, డెమొక్రటిక్ పార్టీలో బైడెన్ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్న వైనం



వాషింగ్టన్: అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదావు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ మేరకు తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. సూపర్ ట్యూస్డే ప్రైమరీల పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి.రిపబ్లికన్ పార్టీలో డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మొంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మొంట్లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. తాజా ఫలితాల నేపథ్యంలో ఆమె పోటీ నుంచి వైదొలగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు డెమొక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదావు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే, లాంఛనంగా పార్టీ తరఫున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది.రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి ఎంపిక కావడానికి 1,215 మంది ప్రతినిధుల మద్దతు కావాల్సి ఉంటుంది. సూపర్ ట్యూస్డేకు ముందు హేలీ ఖాతాలో 43 మంది, ట్రంప్ ఖాతాలో 244 మంది ఉన్నారు. తాజా ఫలితాల తర్వాత తన మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ సరిహద్దులు భద్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. పరోక్షంగా అక్రమ వలసలపై విరుచుకుపడ్డారు. తాను మళ్లీ గెలిస్తే ఇంధన రంగంలో దేశాన్ని స్వయంసమృద్ధిగా మారుస్తానని హామీ ఇచ్చారు.

మరోవైపు బైడెన్ ( ) తన హయాంలో జరిగిన అభివృద్ధిని మద్దతుదారులకు వివరించారు. ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణం, మాదక ద్రవ్యాల నియంత్రణ, తుపాకీ విష సంస్కృతిని అరికట్టడం వంటి అంశాల్లో గణనీయ పురోగతి సాధించామని చెప్పారు. ట్రంప్ అధికారంలోకి వస్తే దేశం తిరిగి చీకటి రోజుల్లోకి జారుకుంటుందని పేర్కొన్నారు. ఆయన వల్ల అమెరికా ఉనికికి ముప్పు వాటిల్లినందునే నాలుగేళ్ల క్రితం తాను పోటీకి దిగాల్సి వచ్చిందని తెలిపారు.



# ప్రజల నమ్మకం బుట్టదాఖలు

● జిమ్‌కార్బెట్‌లో సఫారీ కేసుపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు ● ఉత్తరాఖండ్ మాజీ మంత్రి, ఓ అధికారి తీరును తప్పుపట్టింది ● పులుల జీవనాన్ని దెబ్బతీయవద్దని హెచ్చరికలు ● ఒక అడవి పులిని రక్షిస్తే.. పులి అడవిని రక్షిస్తుంది ● అడవికి జరిగిన నష్టాన్ని సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీ చేయాలి ● టైగర్ రిజర్వులను పరిశీలించి సూచనలకు ముగ్గురు సభ్యుల కమిటీ

న్యూఢిల్లీ : జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ బఫర్ జోన్లలో మాత్రమే సఫారీని నిర్వహించాలని సుప్రీం కోర్టు బుధవారం సూచించింది. అడవి మధ్య భాగంలోకి ప్రవేశించి పులుల జీవనాన్ని దెబ్బతీయవద్దని హెచ్చరించింది. ఈ నేషనల్ పార్క్ మధ్యలో పులుల సఫారీ, జూను ఏర్పాటు చేసి జంతువులను బోన్లలో ప్రదర్శనకు ఉంచాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం గతంలో ప్రతిపాదించింది. దీనిపై జంతుప్రేమికుడు, లాయర్ గౌరవ్ బన్సల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ క్రమంలో జిమ్ కార్బెట్లో చెట్ల నరికివేత, అక్రమ నిర్మాణాల విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించింది. న్యాయమూర్తులు స్పందిస్తూ.. ఒక అడవి పులిని రక్షిస్తే.. పులి అడవిని రక్షిస్తుంది. వాటి సంరక్షణ నిబంధనలకు సఫారీ నిర్వహణ విరుద్ధం. అయినా కానీ, ఉపాధిని దృష్టిలో పెట్టుకొని కేవలం నేషనల్పార్క్ బఫర్ జోన్లో మాత్రమే దానిని నిర్వహించేందుకు కోర్టు అనుమతిస్తోంది. సఫారీ పర్యటనలో కచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందే అని తేల్చి చెప్పింది.

అడవిలో అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఉత్తరాఖండ్ మాజీ మంత్రి హరక్ సింగ్ రావత్, డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ కిషన్ చంద్ తీరును కోర్టు తప్పుపట్టింది. ప్రజల విశ్వాసాన్ని నాయకులు, అధికారులు చెత్తబుట్టలో పారేశారని మండిపడింది. వ్యాపార లక్ష్యాల కోసం వారు చట్టాలను ఉల్లంఘించారు. పర్యటకం పేరిట భవనాలు నిర్మించేందుకు చెట్లను నరికేశారు. నిబంధనలు వాడుకొంటూ ఈ వ్యవహారం నడిపిన తీరును చూసి ఆశ్చర్యపోతున్నాం అని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

దేశంలోని టైగర్ రిజర్వులను పరిశీలించి సూచనలు ఇచ్చేందుకు వీలుగా ముగ్గురు సభ్యుల కమిటీని న్యాయస్థానం నియమించింది. మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని కోరింది.

ఇదే కేసుకు సంబంధించి సీబీఐ దర్యాప్తు కొనసాగుతోందని కోర్టు గుర్తు చేసింది. సీబీఐ దర్యాప్తులో బాధ్యులను గుర్తిస్తారు. అదే సమయంలో అడవిలో పూర్వపు పరిస్థితిని పునరుద్ధరించే బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రభుత్వం దూరంగా వెళ్లలేదు. అడవికి జరిగిన నష్టాన్ని సంబంధిత వ్యక్తుల నుంచి కచ్చితంగా రికవరీ చేయాలి అని పేర్కొంది. దర్యాప్తు పురోగతి నివేదికను మూడు నెలల్లో ఇవ్వాలని పేర్కొంది.

## ఎల్ఆర్ఎస్‌కు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్కు డబ్బులు చెల్లించకుండా ఉచితంగా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రభుత్వం రాకముందు ప్రజలకు ఫ్రీగా ఎల్ ఆర్ ఎస్ ఇస్తామని చెప్పారు కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక 20వేల కోట్ల పైగా ప్రజలపై భారం వేస్తుంది దీన్ని ఉచితంగా చేయాలనీ లిబర్టీ జిహెచ్ఎంసి వద్ద అంబర్ పేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ దర్న నిర్వాంచారు ఈ కార్యక్రమం లో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు, మరియు నల్లకుంట డివిజన్ ప్రసిడెంట్ మేడి ప్రసాద్, గోల్నాక డివిజన్ ప్రసిడెంట్ కొమ్ము శ్రీను, అంబర్పేట్ డివిజన్ ప్రసిడెంట్ సిద్దార్థ్ ముదిరాజ్, కాచిగూడ డివిజన్ ప్రసిడెంట్ బిష్మ, బాగ్ అంబర్పేట్ డివిజన్ ప్రసిడెంట్ చందు, సినియర్ నాయకులు జనార్దన్, గాజుల గోపాల్,శంకర్ గంగపుత్ర, ప్రకాష్ రెడ్డి, జె.డి. రాహుల్, బాబా గౌస్ పాషా, ప్రణీత్ రెడ్డి, సాయి, నందు,తదితరులు పాల్గొన్నారు.

# సందేశ్‌ఖాలీ తుపాను మొదలైంది

● దేశమంతటికీ విస్తరిస్తుంది ● నారీశక్తి వందన్ అభినందన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ
● మహిళలని వేధించిన వ్యక్తిని మమత రక్షించడానికి ప్రయత్నిస్తోంది
● తన శక్తినంతా ఉపయోగిస్తోందంటూ బెంగాల్ ప్రభుత్వంపై మోడీ ఫైర్
● ఇలాంటి ఘటనలు సిగ్గు చేటని ఆగ్రహం



కోల్కతా: టీఎంసీ ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ మహిళలు ఆగ్రహంతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. సందేశ్ఖాలీ లో మొదలైన తుపాను అక్కడే ఆగిపోదని, రాష్ట్రం నలుమూలలకు చేరుతుందని హెచ్చరించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్ ప్రాంతంలో నారీశక్తి వందన్ అభినందన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

కొద్దిరోజులుగా బెంగాల్లో సందేశ్ఖాలీ ప్రాంతం వార్తల్లో నిలుస్తోంది. సస్పెన్షన్ ఎదుర్కొంటోన్న టీఎంసీ నేత షాజహాన్ షేక్ స్థానికుల నుంచి భూములను లాక్కోవడం, ఇవ్వనిపక్షంలో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఆ అకృత్యాలపై అక్కడి మహిళలు రోడ్డెక్కిన సంగతి తెలిసిందే. ఆ వ్యక్తిని రక్షించడానికి బెంగాల్ ప్రభుత్వం తన శక్తినంతా ఉపయోగిస్తోందని దుయ్యబట్టారు.

ఈసారి ఎన్డీయే 400 స్థానాలు గెలుచుకుంటుంది. ఇండియా కూటమిలో ఇప్పటికే వణుకు మొదలైంది. అందుకే నన్ను నిందించడం మొదలుపెట్టారు. నాకు కుటుంబం లేకపోవడంతో వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని అన్నారు. ఈ దేశమే నా కుటుంబమని వారు తెలుసుకోవాలి. ఈ సోదరీమణులంతా నా కుటుంబమే. నాకు ఏదైనా సమస్య వస్తే.. ఈ మాతృమూర్తులు, సోదరీమణులు, కుమార్తెలు ఓ కవచంలా నిలుస్తారు. సందేశ్ఖాలీ()లో అకృత్యాలు సిగ్గుచేటు. కానీ వాటిని టీఎంసీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆ ప్రభుత్వం మీ మీద కంటే.. తన నేతలపైనే నమ్మకం ఉంచింది. ఈ మాఫియాపై పోరాడేందుకు బెంగాల్ మహిళలు బయటకు వచ్చారు. ఇప్పుడు ఈ రాష్ట్రం మొత్తం సందేశ్ఖాలీ తుపానును ఎదుర్కోనుంది అని వ్యాఖ్యలు చేశారు.

టీఎంసీ పార్టీ మహిళలను రక్షించలేదు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాలకు ఉరిశిక్ష విధించాలని భాజపా నిర్ణయించింది. మహిళలు ఫిర్యాదు చేసేందుకు మేము విమెన్ హెల్ప్లైన్ను ఏర్పాటుచేశాం. మమతా బెనర్జీ ప్రభుత్వం వల్ల బెంగాల్లో అది పనిచేయడం లేదు అని విమర్శించారు.

మోదీ ర్యాలీకి బయల్దేరిన బస్సుల నిలిపివేత..

మోదీ సభ నేపథ్యంలో సందేశ్ఖాలీ ప్రాంతానికి చెందిన మహిళలు బస్సుల్లో బయల్దేరారు. అయితే పోలీసులు వాటిని మధ్యలోనే అడ్డుకున్నారు. భద్రతాపరమైన కారణాలతో వాటిని నిలిపివేసినట్లు వెల్లడించారు. భాజపానే ఆ బస్సులను ఏర్పాటుచేసింది. తమను కావాలనే అడ్డుకున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. బరాసత్, సందేశ్ఖాలీ.. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని ప్రాంతాలే.

## బీఎస్పీతో పొత్తుతో తిరగబడ్డ కోనప్ప
### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేత కోనేరు కోనప్ప

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ నేత, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం మధ్యాహ్నం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా కోనేరు కోనప్ప సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.రానున్న లోక్ సభ ఎన్నికల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కోనేరు కోనప్ప పోటీ చేయగా, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. వీరిద్దరిపై బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు విజయం సాధించారు.

# నిందితుడి ఆచూకీ చెబితే 10లక్షల రివార్డు



బెంగళూరు: బెంగళూరులోని రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో దర్యాప్తును ఎన్ఐఏ () వేగవంతం చేసింది. ఇందులోభాగంగా బుధవారం కీలక ప్రకటన చేసింది. నిందితుడి ఫొటోను విడుదల చేసిన

రామేశ్వరం కెఫేలో బాంబు పేలుడు ఘటనలో ఎన్ఐఏ దర్యాప్తు వేగవంతం

అధికారులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించారు. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ () అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. సమాచారం చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపింది. మార్చి 1న బెంగళూరులోని రామేశ్వరం కెఫేలో పేలుడు ఘటన యావత్ దేశాన్ని కలవరపెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ -ఎన్ఐఏకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో నిందితుడు ఆర్డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సీసీ కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ఇందుకోసం ఐదు కిలోమీటర్ల పరిధిలోని 300 సీసీ కెమెరాల చిత్రాలను విశ్లేషించారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. టైమర్ బాంబు సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. అతడిని ప్రధాని అనుమానితుడిగా గుర్తించిన ఎన్ఐఏ అధికారులు.. సమాచారం ఇచ్చిన వారికి రివార్డు ఇస్తామని తాజాగా ప్రకటించారు.

# మా ప్రభుత్వంలో జర్నలిజానికి స్వేచ్ఛ

● నిరంతరం ప్రజా ఆకాంక్షల కోసం జర్నలిస్టులు పని చేశారు : సీఎం రేవంత్ రెడ్డి ● పరిశోధనాత్మక జర్నలిజం ప్రభుత్వాలనే కూల్చేస్తుంది ● పొత్తూరి స్మారక అవార్డు ఎస్ వెంకట నారాయణకు ఇవ్వడం అభినందనీయం ● మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, సీనియర్ ఎడిటర్ రామచంద్రమూర్తి, పాశం యాదగిరి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పరిశోధనాత్మక జర్నలిజంతో ప్రభుత్వాలు కూలిపోతాయని, తమ ప్రభుత్వం జర్నలిస్టులకు ఫ్రీడం ఇస్తుందని తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో పొత్తూరు వెంకటేశ్వర స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కారాన్ని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వెంకటనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞ సూచనలతో పరిపాలనలు తప్పకుండా తీసుకుంటామని, అంతర్జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టు వెంకటనారాయణ 50 సంవత్సరాలు అభివృద్ధిలో రాణించడం చాలా గొప్ప విషయం అన్నారు. తగ్గుతూ వస్తుంది తగ్గుతూ వస్తుంది ఇది పొంచి ఉన్న ప్రమాదం రాజకీయంలో కావచ్చు పాత్రికే రంగంలో కావచ్చు వివిధ రంగాల్లో నైపుణ్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయస్థాయిలో తగ్గడం బాధాకరం జాతీయస్థాయిలో తెలుగు వాళ్ళు పాత్ర పోషించాలి ఆనాడు పివి నరసింహారావు, నీలం సంజీవరెడ్డి, ఎన్టీ రామారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు పెద్దలు పనిచేసినటువంటి అనుభవాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఢిల్లీ పైన పనిచేసే వారిపై కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని ప్రకటించారు.




పొత్తూరి వెంకటేశ్వర స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కార గ్రహీత సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వెంకటనారాయణ మాట్లాడుతూ తాను ఏ స్థాయిలో ఉన్న తన జన్మభూమిలో పొత్తూరు వెంకటేశ్వరరావు స్మారక పాత్రికే పురస్కారాన్ని అందుకోవడం గర్వపడుతున్నానన్నారు. పొత్తూరు వెంకటేశ్వరరావు ప్రజల కోసం పనిచేసిన జర్నలిస్ట్ అని కొనియాడారు. గుంటూరులో జన్మించినప్పటికీ తెలంగాణలో స్థిరపడి ఎన్నో పత్రికల్లో పనిచేసి సమాజం కోసం పనిచేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన వారిలో పుత్తూరు వెంకటేశ్వరరావు సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. దివంగత ఎడిటర్ పొత్తూరి వెంకటేశ్వరరావు జర్నలిస్టులకు రోల్ మోడల్ అని కొనియాడారు. జర్నలిజం పెట్టుబడుతారుల చేతిలో ఉన్నప్పటికీ జర్నలిస్టులు ఇప్పటికి కూడా విలువల జర్నలిజం చేస్తున్నారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి మాట్లాడుతూ తెలుగు జర్నలిజంలో పొత్తూరి వెంకటేశ్వర రావు ఒక దిగ్గజమని కొనియాడారు. సీనియర్ సంపాదకులు పొత్తూరు వెంకటేశ్వరరావు స్మార్త ఉత్తమ పాత్రికేయ పురస్కారాన్ని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వెంకట నారాయణకు ఇవ్వడం సముచిత గౌరవం అన్నారు. దేశ జర్నలిస్టు దిగ్గజాలలో ఎస్. వెంకటనారాయణ కు ప్రత్యేకత ఉందని కొనియా డారు. పుత్తూరి స్మారక పురస్కారాన్ని ఎస్. వెంకటనారాయణకు అందించడం అబినందనియమని ఆన్నారు. కార్యక్రమంలో దివంగత సీనియర్ పొత్తూరి వెంకటేశ్వర రావు కుమారుడు ప్రేమగోపాల్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, పాశం యాదగిరి, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు హేమ సుందర్, సీఎం పిఆర్ఓ అయోధ్య రెడ్డి, ప్రముఖ రచయిత బిఎస్ రాములు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, కలయిక ఫౌండేషన్ అధినేత చేరాల నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

### ఎస్. వెంకటనారాయణ నేపథ్యం

1943లో సెప్టెంబర్ నెల ఆరో తేదీన తెలంగాణ ప్రాంతంలోని పూర్వ కరీంనగర్ ప్రస్తుత హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ గ్రామంలో జన్మించారు స్వగ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్య నిజాం కాలేజీలో ఉన్నత విద్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జర్నలిజంలో స్నాతకోత్సవ పట్టా అందుకున్నారు అత్యున్నత స్థాయిలో మార్కులు సంపాదించుకొని షోయబుల్లా ఖాన్ స్వర్ణ పథకాన్ని గెలుచుకున్నారు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పాత్రికే వృత్తిలో అందించిన సేవల గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు విదేశీ కరెస్పాండెంట్ల సౌత్ ఏషియా క్లబ్ కి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు ఈ పదవిని వివిధ స్థాయిల్లో నిర్వహించడం విశేషం మల్టీమీడియాలో స్వేచ్ఛ పాత్రికేయులు ఆస్ట్రేలియాలోని నెట్వర్క్ సెవెన్ ఛానల్ కి సౌత్ ఏషియా బ్యూరో చీఫ్ గా వ్యవహరిస్తున్నారు కొలంబోలోని ఇస్లాం న్యూస్ పేపర్కు భారత్ బ్యూరో చీఫ్ గా సౌత్ ఆఫ్రికాలోని జోహాన్నెస్ బర్గ్ లోని శ్రావ్య మాధ్యమాల ప్రతినిధి. అహ్మదాబాద్ నుండి టైమ్స్ ఆఫ్ ఇండియా లో పాత్రికేయునిగా రంగ ప్రవేశం చేసిన ఎస్ వెంకట్ నారాయణ ఇప్పటికీ అర శతాబ్ద కాలంగా జర్నలిజంలో కొనసాగుతున్నారు.

లండన్ లోని డి సందేశం లండన్కు సమ్మర్స్ కాలర్గా సేవలందించారు ది బోస్టన్ క్లబ్ పత్రికకు వ్యాసాలు రాశారు ఇండియా టుడే, వార్త సంచికకు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గా, సీనియర్లేటర్ గా సేవలందించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, విపి సింగ్, ఐకే గుజ్రాల్, జనరల్ జియా పులే హక్, బెనజీర్ భుట్టో, ఇమ్రాన్ ఖాన్, జేకే జయవర్ధనే, చంద్రిక కుమార తుంగ, మహేంద్ర రాజపక్సా, రాబర్ట్ ముగాబే, జిగ్మే సింగ్ సింఘె వాంజ్ చుక్ ప్రముఖుల వంటి దేశ విదేశీ ప్రముఖులను ఎస్ వెంకట్ నారాయణ ఇంటర్వ్యూ చేశారు. ఎన్టీఆర్ బయోగ్రఫీ పేరుతో జీవిత చరిత్రను సైతం గ్రంథంగా రాశారు.


## దేశంలో మోడీ మాయ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సహా ఇతర విపక్ష పార్టీలు ప్రధాని నరేంద్ర మోదీకి కుటుంబం లేదంటూ విమర్శలు చేస్తున్నాయని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ, వారసత్వ, అవినీతిని ఎండగడుతున్నందుకే మోడికి కుటుంబం లేదని ఎగతాళి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీలు కుటుంబమే ఫస్ట్ అని పనిచేస్తుంటే మోదీ మాత్రం నేషన్ ఫస్ట్ నినాదంతో పని చేస్తున్నారన్నారు. 140కోట్ల దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులని మోదీజీ భావిస్తారని తెలిపారు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా మోదీకి బ్రహ్మరథం పడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని దుయ్యబట్టారు. మేరా భారత్ – మేరా పరివార్ అనే భావనతోనే మోదీజీ జీవిస్తున్నారని, ప్రతిక్షణం ప్రజలకు సేవ చేసేందుకే ఆలోచిస్తూ ప్రజల ఆశయాలు నెరవేర్చేందుకు శ్రమిస్తారని గుర్తుచేశారు. అందుకే, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అనే నినాదంతో దేశ ప్రజలంతా ఏకమవుతున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా.. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 90 రోజులు గడిచినా కూడా అమలు చేయలేకపోతున్నారని చురకలు అంటించారు. కేసీఆర్ అడుగుజాడల్లో, బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య సయోధ్య కుదర్చడానికి మజ్లిస్ పార్టీ వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో నిలిచేది, గెలిచేది బీజేపీ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడికి వెళ్ళినా మోదీకి బ్రహ్మరథం పడుతున్నారు. దాన్ని కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు తట్టుకోలేకపోతున్నాయి. అందుకే మోదీకి కుటుంబం లేదని విమర్శలు చేస్తున్నారని, దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులు అని మోదీజీ భావిస్తున్నారు. దేశ వ్యాప్తంగా పేదలకు ఇళ్లు కట్టించిన ప్రధానికి సొంత ఇల్లు కూడా లేదని, రోజుకు 18 గంటలకు పైగా పనిచేస్తున్న మోదీ గారిని చూసి దేశ ప్రజలు ముగ్ధులవుతున్నారు.అందుకే దేశమంతా ఫిర్ ఏక్ బార్.. మోదీ సర్కార్ అని నినదిస్తోంది.

# నేడే ఢిల్లీకి చంద్రబాబు నాయుడు

● టీడీపీ రెండో జాబితాపై కసరత్తు ● మరోవైపు బిజెపితో పొత్తు వ్యవహారంపై చర్చ
● ఢిల్లీలో అమిత్ షాతో చర్చించే అవకాశం ● బాబు నివాసానికి క్యూ కడుతున్న ఆశావహులు



అమరావతి : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల రెండో జాబితా త్వరలోనే విడుదల కానుందని తెలుస్తోంది. జనసేన పార్టీతో పొత్తు వల్ల కొన్నిస్థానాల్లో సీట్ల సర్దుబాటు చేయాల్సి ఉంది. అందుకే అటు జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, ఇటు టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యి సీట్ల కేటాయింపు చర్చించారని అంటున్నారు. తెలుగుదేశం అధినే చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సుమారు గంటన్నర పాటు ప్రస్తుత రాజకీయాలపై బీజేపీ పొత్తు, మొదటి లిస్ట్ ప్రకటించిన తర్వాత వెల్లువెత్తిన అసంతృప్తుల వ్యవహారం, ప్రకటించాల్సిన స్థానాలపై అనుసరించాల్సిన వ్యూహం గురించి మాట్లాడుకున్నారు. ఎక్కువ భాగం భారతీయ జనతా పార్టీతో పొత్తు వ్యవహారం గురించి డిస్కషన్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి.

వచ్చే వారంలో నోటిఫికేషన్ రానుందని వార్తలు వస్తున్న టైంలో ఏపీలో పొత్తుల వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. ప్రస్తుతానికి టీడీపీ జనసేన పొత్తులో భాగంగా సీట్లు ప్రకటించి ప్రచారం మొదలు పెట్టాయి. ఈ కూటమిలోకి బీజేపీ వస్తుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఓ సారి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి చర్చలు కూడా జరిపారు. ఇది జరిగి నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఎలాంటి పురగతి లేదు. ఈ పొత్తు కోసమే టీడీపీ జనసేన ఎంపీ స్థానాలు ఖరారు చేయలేదు. సమయం ముంచుకొస్తున్న టైంలో ఢిల్లీ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు.

పొత్తు వ్యవహారం ఓ వైపు కీలకంగా ఉంటే... మరో వైపు అభ్యర్థుల జాబితాపై కూడా చర్చలు జరిపినట్టు సమాచారం. టీడీపీ ఇప్పటికే 94 మంది అభ్యర్థులను ప్రకటించింది. జనసేన ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. పొత్తులో భాగంగా టజనసేనకు 24 సీట్లు కేటాయించారు. ఇందులో ఐదుగురు అభ్యర్థులను ఖరారు చేశారు. ఇంకా 19 మంది పేర్లు వెల్లడించాల్సి ఉంది. టీడీపీ ఇంకా ఎంత మంది జాబితా విడుదల చేయాలో తేలాల్సి ఉంది. బీజేపీతో పొత్తు ఉంటే ఒకరకమైన జాబితా లేకుండా మరో జాబితా రిలీజ్ చేయాల్సి ఉంటుంది. ఈ లోపు ఇరువురు ఢిల్లీ వెళ్లబోతున్నారని కూడా టాక్ నడుస్తోంది.

దీనిపై కసరత్తు చేస్తున్నారు ఇరుపార్టీల అధినేతలు. ప్రకటించాల్సిన నియోజకవర్గాల్లో ఆశావాహులు, సర్వేల్లో ముందంజలో ఉన్న వారి వివరాలు సేకరిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు అభ్యర్థుల జాబితాను పూర్తిగా ప్రకటించేయాలన్న ఆలోచనలో టీడీపీ, జనసేన ఉంది. ఆ దిశగానే కసరత్తు జరుగుతోంది.

: ఏపీలో అధికారం దక్కించుకోవడమే లక్ష్యంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పావులు కుదువుతున్నారు. ఇప్పటికే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసిన ఆయన.. సెకండ్ లిస్ట్ పై కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ కావడం ఆసక్తిగా మారింది. ఉండవల్లిలోని టీడీపీ అధినేత నివాసానికి జనసేనాని వెళ్లారు. దాదావు గంటన్నరపాటు ఇరువురు నేతలు చర్చించుకున్నారు. అభ్యర్థుల ఎంపికపై సమాలోచనలు జరిపారు.

మరోవైపు టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఢిల్లీకి వెళతారని తెలుస్తోంది. అందుకే ఇరువురు నేతలు చర్చించుకున్నారని సమాచారం. టీడీపీ–జనసేన కూటమిలో బీజేపీ చేరికపై చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

మరోవైపు చంద్రబాబు నివాసానికి టీడీపీ నేతలు క్యూకట్టారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న నాయకులు ఉండవల్లిలోని ఆయన ఇంటికి తరలి వచ్చారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గౌతు శ్యామ్ సుందర్ శివాజీ చంద్రబాబుతో భేటీ అయ్యారు. సర్వేపల్లి టిక్కెట్ పై సోమిరెడ్డి చర్చించారని తెలుస్తోంది. పలాస ఎమ్మెల్యే టిక్కెట్ తన కుమార్తె గౌతు శిరీష్ కు ఇవ్వాలని గౌతు శ్యామ్ సుందర్ శివాజీ కోరారని సమాచారం.

అలాగే శ్రీకాకుళం ఎంపీ కింజరావు రామ్మోహన్ నాయుడు కూడా టీడీపీ అధినేతను కలిశారు. పెందుర్తికి చెందిన టీడీపీ నాయకుడు బండారు అప్పలనాయుడుతో కలిసి రామ్మోహన్ నాయుడు టీడీపీ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. పెందుర్తి టిక్కెట్ ను టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆశిస్తున్నారు. అందువల్లే ఆయన అల్లుడు ఎంపీ రామ్మోహన్ నాయుడు, బండారు అప్పల నాయుడు చంద్రబాబుతో భేటీ అయ్యారు.

# చివరి దశలో విజన్ వైజాగ్ సదస్సా?

● జగన్‌ను విశాఖ ప్రజలు విశ్వసించరు ● సిగ్గు ఉంటే మరోసారి అలోచించుకో జగన్
● విజయమ్మను ప్రజలు ఘోరంగా ఓడించారు ● విచ్చలవిడిగా ఖర్చు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాఠం చెప్పారు ● మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖ పట్నం: విశాఖ ప్రజలు సీఎం జగన్మోహన్ రెడ్డిని విశ్వసించరని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ళలో ఏర్పాటు చేయాల్సిన సదస్సును.. అధికారం కోల్పోయే చివరి దశలో ఏర్పాటు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ముఖ్యమంత్రి సిగ్గు లేకుండా చివరి రోజుల్లో విజన్ వైజాగ్ పేరుతో సదస్సు పెట్టారని గంటా ఆరోపించారు. సిగ్గు ఉంటే దీనిపై మరోసారి అలోచించుకోవాలని సూచించారు.

విశాఖలో పోటీ చేసిన విజయమ్మను ఇక్కడి ప్రజలు ఘోరంగా ఓడించాలని, దీనికి కారణం ప్రజలు నమ్మకపోవడమేనని గంటా పేర్కొన్నారు. విశాఖ ప్రజలు ఎలాంటి పార్టీని కోరుకుంటున్నారో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. 2019లో ఒక్క చాన్స్ అంటే ప్రజలు నమ్మారని, అటువంటి పరిస్థితిలో విశాఖలోని నాలుగు దిక్కుల్లోనూ వైసీపీని ఓడించారని గంటా విమర్శించారు. విశాఖలోని నాలుగు దిక్కుల్లో స్థానం లేకుండా చేసిన విషయాన్ని గుర్తించుకోవాలని స్పష్టం చేశారు గంటా. గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టీడీపీని విశాఖ ప్రజలు గెలిపించారని వివరించారు. డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారని, ఓటర్లను బయటపెట్టారని, ప్రలోభాలు పెట్టినా ఆఖరుకు చిరంజీవికే ఈ ప్రాంత ప్రజలు పట్టం కట్టిన విషయాన్ని గంటా గుర్తు చేశారు. గడిచిన ఐదేళ్ళలో విశాఖలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని గంటా ప్రశ్నించారు. బస్సు షెల్టర్, ఫ్లోటింగ్ బ్రిడ్జీ ఇరిగిపోయిందని, ఐదేళ్ళలో ఒక్క ఇన్స్టిట్యూట్ కూడా పెట్టలేదన్నారు. కానీ, ఐదేళ్లలో 15 ఎలిప్యాడ్లు ఏర్పాటు చేశారని విమర్శించారు. పరదాలు కట్టాలి, చెట్టులు నరకాలన్నట్టుగా పాలన సాగిస్తున్నారని గంటా శ్రీనివాసరావు దుయ్యబట్టారు. మద్యపాన నిషేధం, రైల్వే జోన్, ప్రత్యేక హోదా ప్రజలు అడుగుతారనే సీఎం జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్లలో తిరుగుతున్నారని మాజీ మంత్రి గంటా విమర్శించారు. వచ్చే ఎన్నికల తరువాత విశాఖలో ఉంటానని సీఎం చెబుతున్నారని.. అది కలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు.

గడిచిన ఐదేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 – 2019 మధ్య కాలంలో ఐఐఎం, ఐఐటపీఈ, ఐఎస్ఆర్, నిట్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ తరహా ప్రతిష్టాత్మక సంస్థలను ఈ ఐడియాలలో ఒకటైన ఏర్పాటు చేశారా అని గంటా శ్రీనివాసరావు సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో విశాఖలో ఏర్పాటు చేసిన టెంపుల్టన్, లులు, హెచ్ఎస్బిసి వంటి ప్రముఖ సంస్థలను విశాఖ నుంచి తరిమేసారని ఆరోపించారు. గతంలో తాము ప్రోత్సహించిన 100కు పైగా స్టార్టప్ కంపెనీలను మూసేశారని, రన్నింగ్ లో ఉన్న ఎన్నో ఐటి కంపెనీలు మూతపడ్డాయని గంటా విమర్శించారు.

అమరావతిని వరల్డ్ క్లాసు రాజధానిగా అభివృద్ధి చేసే ఉద్దేశంతో దేశంలోనే ప్రముఖ సంస్థలను అమరావతికి ఆహ్వానించామన్నారు. అమరావతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు 18 వచ్చి తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుగుణంగా 27 ఎకరాలు అందించామని, ప్రస్తుతం అవన్నీ నిర్వీర్యం అయిపోయాయని గంటా ఆవేదన వ్యక్తం చేశారు. 24 కేంద్ర ప్రభుత్వ రంగ విభాగాలకు 200కు పైగా ఎకరాలను కేటాయించామని, రాజధాని ఎక్కడో తెలీక ఆయా సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేయలేని దుస్థితిలో ప్రస్తుతం ఉన్నాయన్నారు. ఇవన్నీ విస్మరించి సీఎం జగన్మోహన్ రెడ్డి తన కలల రాజధాని విశాఖ అంటూ పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, సిగ్గు లేకుండా మాట్లాడడం దారుణమని గంట విమర్శించారు.

# వివేకా హత్య వెనుక సీఎం జగన్

● అప్రూవర్‌గా మారిన దస్తగిరి హాట్ కామెంట్స్ ● సీఎం జగన్‌కు ఓటు అడిగే హక్కు ఉందా.?
● డ్రామాలాడుతున్నది ఎవరో తెలుసు



జై భీమ్ భారత్ పార్టీ నుంచి వులివెందులలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని దస్తగిరి స్పష్టం చేశారు.

కడప.. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. వైయస్ వివేక హత్య వెనుక సీఎం జగన్మోహన్ రెడ్డి ఉన్నారంటూ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీలో రాజకీయంగా వేడిని పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి కూడా ఉన్నారన్నారంటూ దస్తగిరి పేర్కొన్నారు. అప్రూవర్ గా మారినందుకు తనను ఎలా అయినా ఈ కేసులో ఇరికించాలని ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య కేసులో జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా సాక్ష్యం చెప్పాలని బెదిరించారని, తాను ఎంతకీ లొంగకపోవడంతో చిత్రహింసలకు గురి చేశారని వివరించారు. నాలుగు నెలల పాటు కడప జైల్లో ఉన్నప్పుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి తనను కలిసి బెదిరించాడని దస్తగిరి ఆరోపించారు.

చైతన్య రెడ్డి తీవ్ర స్థాయిలో తనను బెదిరించాడని దస్తగిరి పేర్కొన్నారు. జైల్లో అధికారులు కూడా చిత్రహింసలు పెట్టారని వాపోయారు. వివేకానందను చంపిన తనకు ఓటు అడిగే హక్కు లేదంటే, ఆయన్ను చంపిన సీఎం జగన్ కు కూడా వులివెందులలో ఓటు అడిగే హక్కు ఉంటుందా.? అని ప్రశ్నించారు. 14 రోజుల పాటు 24 గంటలు లాకప్ లోనే ఉండేలా చేసి హింసించారని, తాను ఇవన్నీ భరించలేక లాకప్ లో ఉన్న దుప్పట్లతో ఉరి వేసుకుని చనిపోతానని చెప్పడంతో కాసేపు బయటికి పంపి మళ్లీ లాకప్ లో పెట్టేవారని లేఖలో ప్రస్తావించారు. తన భార్య మతి స్థిమితం లేకుండా మాట్లాడుతోందని, జైల్లో తనను ఎవరు కలవలేదనేలా జైలో సూపరింటెండెంట్ తనతో లేఖ రాయించుకున్నారని దస్తగిరి మండిపడ్డారు. జైల్లో చైతన్యను కలిసినప్పటికీ సీసీ టీవీ ఫుటేజ్ ను బయట పెట్టాలని డిమాండ్ చేశాడు. చైతన్య తనని బెదిరించి రూ.20 కోట్లు ఆఫర్ చేసిన విషయంతో పాటు జైలు అధికారులు హింసించిన వ్యవహారంపై విచారణ జరపాలని సీబీఐని కోరారు. కొన్ని పత్రికల్లో తాను గొడ్డలి పట్టుకొని ఉన్నట్లు కార్టూన్లు కూడా వేశారని, ఆ కార్టూన్ పక్కనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన భార్య భారతి, ఎంపీ అవినాష్ రెడ్డి ఉండేలా ఫోటోలు వేసి ఉంటే ఇంకా బాగుండేదని వ్యాఖ్యానించారు. ఎంపీ టికెట్ విషయంలోనే వివేకానంద రెడ్డిని హత్య జరిగి ఉంటుందని దస్తగిరి అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తాను జై భీమ్ భారత్ పార్టీ నుంచి వులివెందులలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని దస్తగిరి స్పష్టం చేశారు.

తాము డ్రామాలాడుతున్నట్లు చెబుతున్నారని దస్తగిరి విమర్శించారు. డ్రామాలు ఎవరు ఆడుతున్నారో అందరికీ తెలుసని అన్నారు. ఈ ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వమే ఉందని, మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన సిట్ అధికారులకు కట్టుకథలు చెప్పామని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అండగా ఉంటామని జగన్, భారతిరెడ్డి నుంచి సమాచారం వచ్చిందని దస్తగిరి వివరించారు. మాట వినకుంటే మమ్మల్ని ఏదో ఒకటి చేస్తాం అనే ధీమాతో ఉన్నారన్నారు. తనకు సహాయం చేసిన వారిని భయభ్రాంతులకు గురి చేశారని, తన తరఫున వాయిదాలకు తిరగకూడదని కడపకు చెందిన లాయర్ చంద్రగుప్తను భయపెట్టారని ఆరోపించారు. జైలులో జరిగిన ప్రతి అంశం పైన జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు దస్తగిరి వివరించారు.

# వైసీపీలోకే ముద్రగడ

● 12వ తేదీన కుటుంబమంతా చేరే అవకాశం ! ● ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి ముద్రగడతో మంతనాలు ● పెద్దాపురం లేదా పిఠాపురం సీట్లలో ఒక చోట అవకాశమిస్తామని హామీ
● గత కొంత కాలంగా జనసేన తక్కువ సీట్లు తీసుకుందంటూ ముద్రగడ లేఖలు



కాకినాడ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 12న ఆయన వైసీపీలో చేరే అవకాశం ఉంది. ముద్రగడ ఇంటికి వైసీపీ నేత జక్కంపూడి గనేష్ వెళ్లి చర్చలు జరిపారు. వైసీపీలో చేరాలని ఆహ్వానించారు. వైసీపీ ఎంపీ, ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ రీజనల్ కోర్డినేటర్ మిథున్ రెడ్డి ముద్రగడతో ఫోన్ లో మాట్లాడారు.. వైసీపీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పెద్దాపురం లేదా పిఠాపురం సీట్లలో ఒక చోట ముద్రగడకు లేదా ఆయన కుటుంబసభ్యులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. దీంతో పద్మనాభం ఓకే చేసినట్లుగా చెబుతున్నారు. ముద్రగడ పద్మనాభం జనవరి ఒకటో తేదీన భారీ విందు సమావేశం పెట్టారు. ఈ సమావేశంలో వైసీపీలో చేరుతారని ప్రకటిస్తారని అనుకున్నారు. కానీ ఆయన ప్రకటించలేదు. తర్వాత వైసీపీలో చేరేది లేదన్నారు. జనసేనలో చేరుతానని ప్రకటించారు. అయితే పవన్ కల్యాణ్ ముద్రగడ నివాసంకు వచ్చి పార్టీలోకి ఆహ్వానించే అవకాశం ఉన్నట్లుగా కొన్ని పరిణామాలు కూడా చోటు చేసుకున్నాయి. పవన్ ఇంటికి వచ్చి ఆహ్వానిస్తారని అనుకున్నా రాకపోవడంతో ముద్రగడ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ జనసేన పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ సీట్లలో పోటీ చేస్తుంది. దీనిపై ముద్రగడ పవన్ కల్యాణ్ కు లేఖ రాశారు. జనసేన తక్కువ సీట్లు తీసుకుందన్నారు. ఈ లేఖ తరువాత పవన్ టీడీపీ జనసేన నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. పార్టీ మద్దతు దారులు నాకు సలహాలు ఇవ్వద్దు.. నాపై నమ్మకం ఉంటే నాతో కలిసిరండి అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ముద్రగడ జనసేనకు దూరమైనట్లు.. వైసీపీలో చేరుతారని ప్రచారం జరుగుతూ వచ్చింది. ఆయన వైసీపీ తరఫున పిఠాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతారని, ఒకవేళ ఆయన పోటీ చేయకపోయినా ఆయన కుమారుడు పోటీ చేస్తారని వైసీపీ వర్గాలు పేర్కొంటూ వచ్చాయి. ఈ క్రమంలో పిఠాపురంర ఇంచార్జ్.. వంగా గీతను.. పిలిపించి మాట్లాడారు సీఎం జగన్. పవన్ కల్యాణ్ పోటీ చేస్తే మార్పు ఉండవచ్చని చెప్పారు. ముద్రగడ పద్మనాభం సీనియర్ నేత. టీడీపీ హయాంలో కావు రిజర్వేషన్ల కోసం పోరాడారు. తునిలో ఆయన నిర్వహించిన సభ ఉద్రిక్తతకు దారి తీసింది. రైలు ను కూడా తగులబెట్టారు. అయితేతర్వాత రిజర్వేషన్ల ఉద్యమాన్ని వదిలేశారు. వైసీపీతో దగ్గరగావ్యవహరిస్తున్నారు.. మళ్లీ జనసేనకు దగ్గరయ్యారు. ఇప్పుడు మళ్లీ వైసీపీకి వెళ్తున్నారు. భూయాజమాన్య హక్కు చట్టంపై హైకోర్టులో విచారణ వాయిదా అమరావతి, మార్చి 6: ఏపీలో భూ యాజమాన్య హక్కు చట్టంపై ( ) హైకోర్టులో ( ) బుధవారం విచారణ జరిగింది. వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ( ) వేసిన పిటిషన్ ఈరోజు విచారణకు వచ్చింది. పిటిషన్‌పై విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం ముందు అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో లాండ్ టైటిలింగ్ చట్టాన్ని తాము ఇప్పుడే అమలు చేయడం లేదని, అందువలన పిటిషనర్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏజీ చెప్పారు.

## అనంతలో వెంకటమ్మ కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ



అనంతపురం, మార్చి 6: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి నిజం గెలవాలి ( ) కార్యక్రమంలో జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా అనంతపురం నియోజకవర్గం, అనంతపురం టౌన్ 28వ డివిజన్‌లో పార్టీ కార్యకర్త దేరంగుల వెంకటమ్మ కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. టీడీపీ చీఫ్ చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక 16-10-2023న వెంకటమ్మ (70) గుండెపోటుతో మృతిచెందారు. కాసేపటి క్రితమే వెంకటమ్మ నివాసానికి చేరుకున్న భువనేశ్వరి.. వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. వెంకటమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే వెంకటమ్మ కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థికసాయాన్ని భువనేశ్వరి అందించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర శుక్రవారం ఉదయం 10 గంటలకు బర్కత్పురా చౌరస్తాలోని యాదగిరి భవన్ నుండి అఖండ జ్యోతి పాదయాత్ర బయలుదేరుతుందని నిర్వాహకులు తెలిపారు చార్మినార్ చౌరస్తా, ముషీరాబాద్, గాంధీ హాస్పిటల్, చిలకలగూడ చౌరస్తా, మెట్టుగూడ, తార్నాక, హబ్సిగూడ, సుప్రభాత హోటల్ చౌరస్తా వద్ద స్థానిక ప్రజల స్వాగతం స్వీకరించి రాత్రి 9 గంటల వరకు హై స్కూల్ వద్ద చేరుకొని విడిది చేస్తారు. శనివారం ఉదయం ఏడు గంటలకు ఉప్పల్లో బయలుదేరి ఆర్టీసీ వర్క్ షాప్ వద్ద 11 30 నిమిషాలకు వీరాంజనేయ స్వామి దేవాలయం, మేడిపల్లి, నారపల్లి చేరుకుంటుంది. విశ్రాంతి అనంతరం మూడు 30 గంటలకు తిరిగి బయలుదేరి అన్నోజిగూడ ప్రాంతంలో రాత్రి 7 గంటల ఘట్కేసర్ చేరుకుంటుంది. గ్రామస్తుల స్వాగతం స్వీకరించి ఎనిమిది గంటల ప్రాంతంలో ఘట్కేసర్ లోని ఎదులాబాద్ రోడ్డు మంకాలమ్మ గుడి వద్ద చేరుకొని విడిది ఉంటుంది. ఆదివారం ఉదయం ఏడు గంటల ఘట్కేసర్ లో బయలుదేరి బీబీనగర్ రైల్వే క్రాసింగ్ పగిడిపల్లికి చేరుకుంటుంది శ్రీ రామాలయం వద్ద స్థానిక యువకుల భజన బృందం వారి సాంస్కృతిక కార్యక్రమాలు భజన అనంతరం నల్గొండ క్రాస్ రోడ్డు వద్దకు భువనగిరి భక్త బృందం వారి స్వాగతాన్ని స్వీకరిస్తారు. పురవీధుల్లో ఊరేగింపు సాగిన అనంతరం వివేరా హోటల్ వద్ద విడిది చేస్తుంది సోమవారం ఉదయం ఏడు గంటలకు భువనగిరిలో బయలుదేరి మధ్యాహ్నం 11:30 నిమిషములకు రాయగిరి బస్టాండ్ వద్ద చేరుకుంటుంది విశ్రాంతి అనంతరం రెండు గంటలకు తిరిగి బయలుదేరి స్టేషన్ వద్ద 15 నిమిషాలు బయోటిక్ ఇండస్ట్రీ వారి స్వాగతాన్ని స్వీకరించి సాయంత్రం 5:30 నిమిషాలకు యాదగిరిగుట్ట చేరుకొని అఖండ జ్యోతిని దేవాలయ అధికారులకు అప్పగించిన అనంతరం వైష్ణవ సమాఖ్య కార్యాలయం వద్ద వేదగోష జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

***అఖండ జ్యోతి కమిటీ***


అఖండ జ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ గా సద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎంపల్లి బుచ్చిరెడ్డి, అధ్యక్షులుగా మక్కపాటి చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా దుగ్యాల పవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా దిడ్డి బాలాజీ, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ లు గా కాసుల సత్యనారాయణ గౌడ్, మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు ముత్తయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా బీ రాకేష్ కుమార్, కోశాధికారిగా గణపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పడాల శ్రీకాంత్ లు నియమితులయ్యారు.

## శివోహం రాగజాగరణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి శని వారం ఉదయం నాలుగు గంటల వరకు హైదరాబాదులోని ఎన్టీఆర్ స్టేడియంలో శివోహం రాగజాగరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వై ఎయిట్ టీవీ చైర్మన్ శ్రీ భాష్యం యదుమోహన్ కన్వీనర్ జి. వెంకటేశ్వరరాజు లు తెలిపారు. వై8 టివి యాజమాన్యం సారధ్యంలో నిర్వహించే శివోహం రాగజాగరణ కార్యక్రమంలో వేల మంది భక్తులతో భక్తి రాగా నృత్యాలతో అత్యంత భక్తి పరవశంతో కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పిఠాధిపతులు మంత్రివర్యులు రాజకీయ సామాజిక వ్యాపార ప్రముఖులు ఆధ్యాత్మికవేత్తలు సినీ ప్రముఖులు కవులు కళాకారులు ప్రత్యేక అతిథులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

## భూయాజమాన్య హక్కు చట్టంపై హైకోర్టులో విచారణ వాయిదా



అమరావతి, మార్చి 6: ఏపీలో భూ యాజమాన్య హక్కు చట్టంపై ( ) హైకోర్టులో ( ) బుధవారం విచారణ జరిగింది. వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ( ) వేసిన పిటిషన్ ఈరోజు విచారణకు వచ్చింది. పిటిషన్‌పై విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం ముందు అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో లాండ్ టైటిలింగ్ చట్టాన్ని తాము ఇప్పుడే అమలు చేయడం లేదని, అందువలన పిటిషనర్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏజీ చెప్పారు. ప్రజల ఆస్తిహక్కుకు భంగం కలిగించే విధంగా చట్టం ఉందని కోర్టుకు న్యాయవాది యలమంజుల బాలాజీ వివరించారు. అడ్వకేట్ జనరల్ చెప్పిన అంశాన్ని రికార్డ్ చేయాలని బాలాజీ కోరారు. గతంలో తాము ఉత్తర్వులు ఇచ్చామని ఇప్పుడు రికార్డ్ చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వానికి హైకోర్టు నాలుగు వారాలు సమయం ఇస్తూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది.



# శక్తి చైతన్యాల ప్రతీక మహా శివరాత్రి

## ముస్తాబయిన శివాలయాలు

## తరలి వస్తున్న భక్తగణాలు


**కోరి కొలిచిన వారికి కొంగుబంగారం, అందరి కోరికలను తీర్చే బోళా శంకరుడు అయిన పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు మహాశివరాత్రి. ప్రతి సంవత్సరం మాఘ బహుళ చతుర్దశి నాడు మహాశివరాత్రి ని జరుపుకుంటారు. మహాశివరాత్రి పర్వదినాన శైవ క్షేత్రాలన్నీ శివనామస్మరణతో మారుమోగుతాయి. మహాశివరాత్రి పర్వదినం అంటే శివయ్యకు, శివుడి భక్తులకు అత్యంత ఇష్టమైన రోజు. ఈరోజు ఎవరైతే భక్తితో శివుడిని పూజిస్తారో.. ఉపవాస, జాగరణ దీక్షలను ఆచరిస్తారో.. వారికి శుభాలు కలుగుతాయని, శివుడి కటాక్షం వారిపై ఉంటుందని చెబుతారు.**

చాంద్రమాన హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెలలోనూ శివరాత్రి పండుగ వస్తుంది. అయితే వీటిని మాస శివరాత్రిగా పిలుస్తారు. కానీ సంవత్సరంలో ఒకేసారి మాఘ మాసంలోని కృష్ణపక్షంలో చతుర్థి నాడు మహాశివరాత్రి వస్తుంది. మహాశివరాత్రి పర్వదినం సాధారణంగా ఫిబ్రవరి నెలలోనూ మార్చిలోనే వస్తుంది. ఇది శీతాకాలం ముగింపు మరియు వసంతకాలం, వేసవిల ప్రారంభంలో వస్తుంది. ఇక మహాశివరాత్రి పర్వదినాన్ని శక్తి, ప్రేమ, ఏకత్వం యొక్క స్వరూపంగా భావిస్తారు. శివరాత్రి పర్వదినాన శివయ్యను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు మహా శివరాత్రి ప్రాముఖ్యత ఇదే అసలు

### ఇంతకీ మహాశివరాత్రి ప్రాముఖ్యత ఏమిటి?


ఎందుకు మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలి? మహాశివరాత్రి వెనుక ఉన్న చరిత్ర ఏమిటి? అంటే హిందూ పురాణాల ప్రకారం మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం జరిగినట్టుగా నమ్ముతారు. పరమశివుడు పురుషుడిని సూచిస్తే ప్రకృతిని పార్వతి దేవి సూచిస్తుంది పార్వతీదేవి సూచిస్తుంది. సృష్టికి మూలమైన శక్తి చైతన్యాల కలయికను మహాశివరాత్రి పర్వదినం సూచిస్తుంది.

మహాశివరాత్రి గురించి ప్రాచుర్యంలో ఉన్న కథ.. లింగోద్భవ వృత్తాంతం ఇక మహాశివరాత్రికి సంబంధించి ఒక కథ ప్రాచుర్యంలో ఉంది బ్రహ్మ విష్ణ మహేశ్వరంలో ఎవరు గొప్ప అన్న వాదన వచ్చినప్పుడు ఆ సమయంలో ఈశ్వరుడు లింగ రూపం ధరించాడని ఆది అంతాలను కనుకోవాలని బ్రహ్మ విష్ణువులకు చెప్పాడని పురాణాలు చెప్తాయి. అయితే అది తెలుసుకోవడం కోసం మహా విష్ణువు శ్వేత వారాహరూపంలో మూలం కనుక్కోవడానికి వెళితే, బ్రహ్మ శివలింగానికి పైభాగం వైపు వెళ్తాడు. ఇద్దరూ మహా శివలింగానికి ఆదిఅంతాలను కనుక్కోలేకపోతారు. బ్రహ్మకు ఆ సమయంలో కేతకి పుష్పం, గోవు దర్శనమిస్తాయి. బ్రహ్మ తన శివలింగాన్ని కనుక్కున్నా నని మొగలిపువ్వుకి, గోవుకు చెప్పి అదే విషయాన్ని విష్ణువు, శివుడితో చెప్పాలని చెబుతాడు.



### శివుడు లింగ రూపంలో ఉండటం వెనుక కథ ఇదే

ఇక బ్రహ్మ చెప్పినట్టుగానే కేతకి పుష్పం, గోవు రెండు బ్రహ్మ శివలింగం యొక్క ఆధునికనుకున్నాడని విష్ణువు, శివుని కి చెబుతారు. వారిద్దరూ అబద్ధం చెబుతున్నారని గుర్తించిన శివుడు అబద్ధం చెప్పించిన బ్రహ్మకు భూలోకంలో గుడి పూజలు ఉండవని శాపాన్ని ఇస్తాడు. ఇక మొగలి పువ్వు పూజకు పనికిరానిదని శపిస్తాడు. గోమాత ముఖంతో అబద్ధం చెప్పి తోకతో నిజం చెప్పినందుకు, గోమాత ముఖం చూస్తే పాపమని, తోక చూస్తే పాప పరిహారమని శివుడు శపిస్తాడు. శ్రీమహావిష్ణువు నిజం చెప్పడం వల్ల ఆయన విశ్వవ్యాప్తంగా అన్నిచోట్ల పూజింపబడతాడని శివుడు అనుగ్రహిస్తాడు. బ్రహ్మ ద్వారా సృష్టించిన ప్రాణకోటిని రక్షించే భారాన్ని, మోక్షం ఇచ్చే అధికారాన్ని కూడా మహావిష్ణువుకు ఇవ్వడం లింగోద్భవ కాలంలోనే జరిగిందని శివపురాణంలోనూ, కూర్మా వాయు పురాణాలలోనూ ప్రధానంగా చెప్పబడింది. ఇక బ్రహ్మ కూడా శివుడికి లింగ రూపం లోనే ఉంటావని శాపాన్ని ఇవ్వడం వల్ల లింగ రూపంలోనే మహా శివుడికి పూజాధికాలు నిర్వహించడం ప్రధానంగా కనిపిస్తుంది.





### శివయ్య అభిషేక ప్రియుడు..

శివరాత్రి రోజు పూజల ఫలితం ఇదే మహాశివరాత్రి పర్వదినాన ప్రతి ఒక్కరు అభిషేక ప్రియుడైన శివుడిని అభిషేకిస్తారు. రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు ప్రతి శైవ క్షేత్రంలోనూ కొనసాగుతాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలను మారుమోగిపోతాయి. ఎటువంటి ఆహారం తీసుకోకుండా ఉపవాస దీక్షతో మహాశివుడిని మనసులో లగ్నం చేసుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి, జాగరణ చేసి స్వామి కటాక్షం కోసం భక్తులు ప్రయత్నం చేస్తారు. మహాశివరాత్రి పర్వదినం నాడు సాయంత్రం 6 గంటల సమయం నుండి రాత్రి రెండు గంటల సమయం వరకు చేసే రుద్రాభిషేకం, బిల్వార్చన అష్టైశ్వర్యాలను కలిగిస్తాయని భక్తులు ప్రధానంగా నమ్ముతారు. మహాశివరాత్రి పర్వదినం రోజు శివుడిని ప్రార్థించడం ద్వారా ఎంతోమంది తమ పాపాలను అధిగమించి, పుణ్యలోకాలకు చేరుకున్నారని అనేక పురాణాలు ఇతిహాసాలలో చెప్పబడింది. అందుకే మహాశివరాత్రి పర్వదినాన్ని జీవితంలో చీకట్లను తొలగించి కాంతులను నింపే పర్వదినంగా జరుపుకుంటారు.

**– సేకరణ శ్రీవల్లి తన్మయి, హైదరాబాద్**

## శివయ్య కోసం రాశికో మంత్రం..

భారతదేశంలో ముఖ్యమైన హిందూ పండుగలలో శివరాత్రి ఒకటి. ఆధ్యాత్మిక జ్ఞానోదయం, బలం, మార్గదర్శకత్వం కోసం భక్తులు శివుని ఆశీర్వాదాన్ని కోరుకుంటారు. ప్రత్యేక పూజలు, ఉపవాసం, ధ్యానంతో కూడిన రాత్రి ఇది. శివరాత్రి ఉపవాసం చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. శివయ్య ఆశీర్వాదం ఇస్తాడని, ఉపవాసం చేస్తే.. కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ రోజున భక్తు లు మహా శివరాత్రి వ్రత కథను కూడా పఠిస్తారు. ప్రతి రాశికి శ్రేయస్సు కోసం మంత్రం ఉంటుంది. పండితులు రాశుల ప్రకారం మంత్రాలను పఠించడం గురించి చెప్పారు.

**మేషరాశి :** మేష రాశి వారు శివునికి నీళ్ళు సమర్పించిన తర్వాత 'ఓం నాగేశ్వరాయ నమః' అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**వృషభ రాశి :** వృషభ రాశి వారు శివలింగానికి పాలు సమర్పించిన తర్వాత 51 సార్లు 'ఓం నమఃశివాయ్' అని జపించాలి.

**మిథున రాశి :** శివుడిని ప్రసన్నం చేసుకోవడానికి ఈ రాశివారు శివుని రుద్రాష్ట కంతో 'ఓం నమః శివాయ కాలం మహాకాల కాలం కృపాలం ఓం నమః' అనే మంత్రాన్ని పఠించాలి.

**కర్కాటక రాశి :** మహాశివరాత్రి నాడు కర్కాటక రాశి వారు ఆవు పాలను నైవేద్యంగా పెట్టి శివ చాలీసాను అత్యంత భక్తిశ్రద్ధలతో పఠించాలి.

**సింహరాశి :** సింహరాశి వారు.. మహాదేవుడికి ఎరుపు రంగు పుష్పాలను సమర్పించిన తర్వాత.. పంచాక్షరీ మంత్రాన్ని జపించాలి.

**కన్య రాశి :** ఈ రాశికి చెందిన వారు మహాశివరాత్రి రోజున 'ఓం నమో శివాయ కాలం ఓం నమః' అనే మంత్రాన్ని జపించాలి. ఈ మంత్రాన్ని జపించేటప్పుడు బాగా ఉచ్చరించేలా చూసుకోవాలి.


**వృశ్చిక రాశి :** వృశ్చిక రాశి వారు శివుడు, పార్వతి దేవిని కలిసి పూజించాలి. 'ఓం పార్వతీ నాథాయ నమః' అని 51 సార్లు జపించాలి.

**ధనుస్సు రాశి :** ధనుస్సు రాశివారు మహాదేవుని పూజించిన తర్వాత తప్పనిసరిగా రుద్రాష్టకం స్తుతి చదవాలి. శివునికి నీటిని సమర్పించేటప్పుడు 'ఓం అంగరేశ్వరాయ నమః' అనే మంత్రాన్ని జపిస్తూ ఉండండి.

**మకరం :** ఈ రాశికి చెందిన వ్యక్తులు శివునికి చందనాన్ని పూసిన తర్వాత 'ఓం భమేశ్వరాయ నమః' అనే మంత్రాన్ని 51 సార్లు జపించాలి.

**కుంభం :** మకరం, కుంభ రాశులకు అధిపతి శని దేవుడు. ఈ రాశి వారు శివునికి పాలు, పెరుగు, తేనె సమర్పించిన తర్వాత 108 సార్లు 'ఓం నమః శివాయ' అనే మంత్రాన్ని జపించాలి.

**మీన రాశి :** మహాశివరాత్రి సందర్భంగా మీనరాశి వారు ఆలయంలో కూర్చుని, శివునికి ధాతురా, భాంగ్ నైవేద్యంగా సమర్పించిన తర్వాత శివాష్టకం చదవడం ఉత్తమం.




సూర్య
విజయవాడ
గురువారం
7 మార్చి 2024





## త్వరలోనే అప్‌డేట్ ఇస్తాను

'కొత్త సీజన్.. కొత్త పాత్ర కోసం ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నాను. త్వరలోనే అప్డేట్ ఇస్తాను'అని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ చేసిన ఫేస్బుక్ పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ పోస్ట్తో అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ధోనీ.. సీఎస్కే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకొని మెంటార్గా కొనసాగుతాడా? అనే చర్చ జోరుగా సాగింది. ధోనీ ఈ సీజన్ ఆడదేమోనని అతని అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కానీ ధోనీ తన కొత్త పాత్ర ఏంటో తెలియజేస్తూ అందరికి షాకిచ్చాడు. చాలా మంది ఊహించినట్లుగానే ధోనీ ఓ యాడ్ కోసం ఈ పోస్ట్ పెట్టినట్లు స్పష్టమైంది. ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్కాస్టర్ జియోసినిమా రూపొందించిన యాడ్లో ధోనీ కొత్త పాత్రలో కనిపించాడు. ఈ ఐపీఎల్ ప్రకటనలో ధోనీ వృఎద్ధుడి పాత్ర పోషించాడు. ఈ ప్రకటనలో తెల్లని వెంట్రుకలతో పాటు మీసాలతో మొబైల్లో జియోసినిమా ద్వారా క్రికెట్ చూస్తున్న ముసలి ధోనీకి గుండెపోటు వస్తోంది. అతన్ని వెంటనే అంబులెన్స్లో ఆసుపత్రిలోకి తరలించే ప్రయత్నం చేయగా.. ముసలి ధోనీ నొప్పితోనే క్రికెట్ చూస్తుంటాడు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు ధోనీ చెప్పిన కొత్త పాత్ర ఇదేనేమోనని కామెంట్ చేస్తున్నారు. ధోనీ మాత్రం ఈ వీడియోపై స్పందించలేదు. ప్రస్తుతం ఐపీఎల్ 2024 సీజన్ కోసం అతను సిద్ధమవుతున్నాడు. ముఖేష్ అంబాని రెండో కుమారుడు అనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ కార్యక్రమానికి సతీసమేతంగా హాజరైన ధోనీ.. అక్కడి నుంచి నేరుగా మంగళవారం చెన్నైకి చేరుకున్నాడు. వచ్చిన వెంటనే చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ ఏర్పాటు చేసిన ప్రాక్టీస్ క్యాంప్లో పాల్గొన్నాడు. నెట్స్లో గంటలకొద్దీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ధోనీ రాకపై చెన్నై సూపర్ కింగ్స్ ప్రత్యేక వీడియోను రూపొందించింది.



# మహిళల క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డు

● డబ్ల్యూపీఎల్‌లో దక్షిణాఫ్రికా పేసర్ షబ్నిమ్ ఇస్మాయిల్ సరికొత్త చరిత్ర ● మహిళల క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతి ● గంటకు 132.1 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) లో దక్షిణాఫ్రికాకు చెందిన మీడియం పేసర్ షబ్నిమ్ ఇస్మాయిల్ సరికొత్త చరిత్ర సృఎష్టించింది. మహిళల క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బాల్ విసిరిన (ఫాస్టెస్ డెలివరీ) అరుదైన రికార్డును తన పేరున లిఖించుకుంది. కుడిచేతి వాటం పేసర్ అయిన షబ్నిమ్ ఏకంగా గంటకు 132.1 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి ఈ ఘనతను నమోదు చేసింది. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్తో అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ బౌలర్ షబ్నిమ్ ఇలా ఫాస్టెస్ డెలివరీతో రికార్డుకెక్కింది. మహిళల క్రికెట్ చరిత్రలో ఇదే అత్యంత వేగవంతమైన బంతి. ఇంతకుముందు కూడా ఈ రికార్డు షబ్నిమ్ పేరిటనే ఉంది. 2016 మహిళల టీ20 వరల్డ్ కప్లో విండీస్తో మ్యాచ్లో ఆమె 128 కిలోమీటర్ల స్పీడ్తో బౌలింగ్ చేయడం జరిగింది. అలాగే 2022 టీ20 వరల్డ్ కప్లో కూడా షబ్నిమ్ 127 కేఎం/హెచ్ వేగంతో బౌలింగ్ చేసింది. ఇక దక్షిణాఫ్రికా తరఫున షబ్నిమ్ ఇస్మాయిల్ ఏకంగా తొమ్మిది టీ20 వరల్డ్ కప్లలో పాల్గొనడం విశేషం. ఇటీవలే ఆమె అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యింది. 34 ఏళ్ల షబ్నిమ్ తన 16 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్ కెరీర్లో మొత్తంగా 127 వన్డేలు, 113 టీ20లు, ఒక టెస్టు మ్యాచ్ ఆడింది. మూడు ఫార్మాట్లలో కలిపి 317 వికెట్లు (వన్డే-191, టీ20-123, టెస్టు-3) పడగొట్టింది.

కాగా, మంగవారం నాటి మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 192 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఢిల్లీ ఇన్నింగ్స్లో జెమీయా రొడ్రిగ్స్ 33 బంతుల్లో 69 నాటౌట్), కెప్టెన్ లాన్నింగ్ (38 బంతుల్లో 53 పరుగులు) అర్ధశతకాలతో రాణించారు. ఇక 193 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన ముంబై 163 పరుగులకే పరిమితమైంది. దీంతో 29 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం నమోదు చేసింది. ఈ విజయంతో ఢిల్లీ పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరింది. ఈ జట్టు ఇప్పటివరకు ఐదు మ్యాచులు ఆడి, నాలుగు విజయాలు నమోదు చేయడంతో ఎనిమిది పాయింట్లతో పాయింట్ల టేబుల్లో టాప్లో ఉంది.

## అట్టహాసంగా ఐఎస్‌పీఎల్ ప్రారంభ వేడుకలు.. నాటు నాటు పాటపై చిందేసిన సచిన్, చెర్రీ



ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో సెలబ్రిటీలు, క్రికెటర్లు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్లోని నాటు నాటు పాటకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్, మెగా పవర్ స్టార్ రాంచరణ్, బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్, తమిళ నటుడు సూర్య, రవిశాస్త్రి కాలు కదిపారు. వారు అలా స్టెప్పులు వేస్తుంటే అభిమానులు కేరింతలు కొట్టారు. ఇలా కొద్దిసేపు ఈ నలుగురు తమ స్టెప్పులతో అభిమానులను ఫిదా చేశారు. మహారాష్ట్రలోని థానేలోని దడొజీ కొనదేవ్ స్టేడియంలో ఈ ప్రారంభ వేడుకలను నిర్వహించడం జరిగింది.

ఇక ఐఎస్పీఎల్ టోర్నీ విషయానికి వస్తే.. ఇది టీ10 ఫార్మాట్లో టెన్నిస్ బాల్తో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో హైదరాబాద్, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్కతా, శ్రీనగర్ జట్లు పోటీ పడుతున్నాయి. హైదరాబాద్ జట్టుకు చెర్రీ యజమానిగా ఉన్నారు. కాగా, చరణ్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. మెగా ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాలో కైరా అద్వాణీ హీరోయిన్గా చేస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

## సిరీస్ కోల్పోయినా.. తలెత్తుకునేలా ఆడాం: బెన్ స్టోక్స్



భారత్తో టెస్ట్ సిరీస్ను కోల్పోయినా.. తలెత్తుకునేలా ఆడామని బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ సిరీస్లో తమకు ఆశించిన ఫలితం రాకపోయినా.. జట్టుగా ఎన్నో సానుకూలంశాలు లభించాయని, తమ ఆట తీరులో ఎంతో వురోగతి సాధించామని అభిప్రాయపడ్డాడు. భారత్ వేదికగా జరుగుతున్న ఈ ఐదు మ్యాచ్ల సిరీస్లో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ 1-3తో సిరీస్ కోల్పోయింది. ఇరు జట్ల మధ్య గురువారం నుంచి ధర్మశాల వేదికగా చివరి టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో బ్రిటీష్ మీడియాతో మాట్లాడిన బెన్ స్టోక్స్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చాలా మంది ఆటగాళ్లు ఈ సిరీస్లో మెరుగైన ప్రదర్శన చేశారని చెప్పాడు. 'ఈ సిరీస్ను 3-1తో కోల్పోయినంత మాత్రానా మేం వెనుకంజలో నిలిచినట్లు కాదు. ఈ సిరీస్లో మాకు అనేక సానుకూలాంశాలు లభించాయి. ఒక జట్టుగా మా ఆట తీరులో ఎంతో వురోగతి సాధించాం. ఈ పర్యటనలో ఆటగాళ్ల వ్యక్తిగత ప్రదర్శనలతో పాటు జట్టు సమష్టితత్వం కూడా ఎంతో అభివృఎద్ధి చెందింది. ప్రతీ ఒక్కరు తమను తాము మెరుగుపరుచుకున్నారు. చాలా మంది ఆటగాళ్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. ప్రతీ ఆటగాడు కూడా చాలా ఫిట్గా ఉన్నాడు. ఈ వేసవికి ముందు మా జట్టు ఆటతీరు భిన్నమైన అనుభూతిని ఇస్తోంది.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు. జానీ బెయిర్ స్టో 100వ టెస్ట్ నేపథ్యంలో అతనిపై బెన్ స్టోక్స్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ మ్యాచ్ చూసేందుకు అతని కుటుంబం మొత్తం ధర్మశాలకు వస్తుందని తెలిపాడు.'ఈ 100వ టెస్ట్ ఎన్నడూ లేని విధంగా జానీ బెయిర్ స్టోకు చాలా ఎమోషనల్ మ్యాచ్గా నిలవనుంది. అతని కుటుంబం మొత్తం ఈ మ్యాచ్ చూసేందుకు వస్తోంది. అతని తల్లి, సోదరి, సతీమణి, కుమారుడు, స్నేహితులు ఈ మ్యాచ్కు హాజరవుతున్నారు. జానీ బెయిర్ స్టోపై వస్తున్న ప్రశంసలకు అతను పూర్తిగా అర్హుడు. అసాధారణ ప్రదర్శనతో అరుదైన ఘనతను అందుకునేందుకు సిద్ధమయ్యాడు.'అని బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ ఐదు మ్యాచ్ల సిరీస్లో హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్లో విజయం సాధించి శుభారంభం చేసిన ఇంగ్లండ్.. అనంతరం వరుసగా మూడు మ్యాచ్లో ఓడి సిరీస్ను కోల్పోయింది. ఈ సిరీస్ షోయబ్ బషీర్, టామ్ హార్ట్లీ వంటి యువ స్పిన్నర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. హైదరాబాద్ టెస్ట్ చివరి ఇన్నింగ్స్లో టామ్ హార్ట్లీ 7 వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించాడు.

ధర్మశాల టెస్ట్తో బెయిర్ స్టోతో పాటు అశ్విన్ కూడా 100 టెస్ట్ మ్యాచ్ల మైలురాయిని అందుకోనున్నాడు. ఇంగ్లండ్ తరఫున ఈ ఫీట్ సాధించనున్న 17వ ప్లేయర్ బెయిర్ స్టో కాగా.. అశ్విన్ 14వ భారత ఆటగాడు. సంయుక్తంగా ఒకే మ్యాచ్లో 100 మ్యాచ్ల ఘనతను అందుకున్న మూడో జోడిగా అశ్విన్-బెయిర్ స్టోలు నిలవనున్నారు.

# సిక్సులు బాదడం కోసం.. పాక్ ఆటగాళ్లకు ఆర్మీ ట్రైనింగ్

● ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలో తగ్గేదేలే అంటున్న పాక్ క్రికెట్ బోర్డు ● పదిరోజుల పాటు మిలిటరీ ట్రైనింగ్ క్యాంపు ● పాక్ ఆటగాళ్లు సిక్సర్లు కొట్టలేకపోతున్నారంటున్న పీసీబీ ఛైర్మన్ నఖ్వీ ● ప్లేయర్లు జాతీయ జట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన

తమ ఆటగాళ్ల ఫిట్నెస్ విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) ముగిసిన వెంటనే జాతీయ జట్టులోని ఆటగాళ్లందరికీ ఆర్మీలో ట్రైనింగ్ ఇప్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు పీసీబీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ తాజాగా ప్రకటించారు. మార్చి 25 నుంచి ఏప్రిల్ 8 వరకు పదిరోజుల పాటు ఈ ట్రైనింగ్ క్యాంపు ఉంటుందని ఆయన వెల్లడించారు. విదేశీ ఆటగాళ్ల తరహాలో పాక్ ప్లేయర్లు సిక్సర్లు కొట్టలేకపోవడమే ఈ శిక్షణకు ఒక కారణంగా నఖ్వీ పేర్కొన్నారు. సిక్సర్లు అలవోకగా బాదాలంటే ఆర్మీ ట్రైనింగ్ తప్పనిసరి అని పీసీబీ భావిస్తోంది. ఇది తమ ఆటగాళ్ల ఫిట్నెస్ను మెరుగుపరిచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పీసీబీ ఛైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఆటగాళ్లు ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్లపై దృఎష్టిసారించే బదులు జాతీయ జట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. మీరు డబ్బు సంపాదించకూడదని నేను చెప్పడం లేదు. లేదా త్యాగం చేయమని మిమ్మల్ని అడగడం లేదు. మేము కూడా చేయడానికి సిద్ధంగా లేము. అయితే మీకు ఒక ఉదాహరణ చెబుతాను. ఒక సంవత్సరం క్రితం నన్ను పంజాబ్ (పాక్ లోని) ముఖ్యమంత్రిగా ఉండమన్నారు. అలా వుండడం వల్ల అది నా వ్యాపారంలో నాకు ఆర్థికంగా నష్టాన్ని కలిగించింది. నేను దానిని పక్కనపెట్టి, అనేక అదనపు ఖర్చులను భరించవలసి వచ్చింది అని నఖ్వీ చెప్పాడు. అంతేగాక ఆగటాళ్లకి తాను 100శాతం మద్దతు ఇస్తానని తెలిపాడు. కానీ, పాకిస్థాన్కు వారి మొదటి ప్రాధాన్యత ఉండాలన్నారు. ఆ తర్వాతే ప్రపంచ టీ20 లీగ్ల విషయమై ఆలోచించాలని చెప్పుకొచ్చాడు. కానీ, పాక్లో ప్లేయర్లు డబ్బుకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి, దేశాన్ని రెండో చాయిస్గా తీసుకోవడం దురదృఎష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే, పాకిస్థాన్ క్రికెట్ జట్టు సైన్యంలో శిక్షణ పొందడం అనేది ఇదే తొలిసారి కాదు. మిస్బా-ఉల్-హక్ కెప్టెన్గా ఉన్న సమయంలో ఇంగ్లండ్తో తమ టెస్ట్ సిరీస్కు సన్నద్ధం కావడానికి పాకిస్థాన్ జట్టు కాకుల్ అకాడమీలో సైనికులతో శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది. ఈ సిరీస్లో మిస్బా మొదటి టెస్ట్లోనే సెంచరీ సాధించాడు. ఆ సమయంలో తన సెంచరీ సెలబ్రేషన్స్ను కూసింత భిన్నంగా చేసుకున్నాడు కూడా. ఈ శతకం తర్వాత మిస్బా.. పది వుషప్స్ చేయడంతో పాటు సైనిక వందనం చేశాడు. తన ఫిట్నెస్కు మిలిటరీ శిక్షణనే కారణమని అర్థం వచ్చేలా అతడు ఇలా వెరైటీగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఇప్పుడు మరోసారి పీసీబీ జాతీయ జట్టు సభ్యులకు మిలిటరీ ట్రైనింగ్ ఇప్పించేందుకు సిద్ధమవుతోందన్నమాట.




# రిషభ్ పంత్ ఆటను చూసుండడు: రోహిత్



ఇంగ్లండ్ బజ్బాల్ అప్రోచ్ను చూసి టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడుతున్నాడని ఆ జట్టు ప్లేయర్ బెన్ డక్కెట్ చేసిన వ్యాఖ్యలపై కెప్టెన్ రోహిత్ శర్మ తనదైన శైలిలో స్పందించాడు. టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఆటను బెన్ డక్కెట్ చూసుండడని సెటైర్లు పేల్చాడు. అసలు ఈ బజ్బాల్ అంటే ఏంటో తనకు తెలియదన్నాడు.

ఇంగ్లండ్తో ఐదు టెస్ట్ల సిరీస్ను 3-1తో గెలుచుకున్న టీమిండియా.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. గురువారం నుంచి ధర్మశాల వేదికగా జరగనున్న ఐదో టెస్ట్లో విజయమే లక్ష్యంగా సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో బుధవారం మీడియా సమావేశంలో పాల్గొన్న రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

ఈ సందర్భంగా ఓ మీడియా ప్రతినిధి యశస్వి జైస్వాల్కు సంబంధించి బెన్ డక్కెట్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా.. రోహిత్ తనదైన శైలిలో బదులిచ్చాడు. 'మా జట్టులో ఒకడుండేవాడు. వాడి పేరు రిషభ్ పంత్. బహుషా బెన్ డక్కెట్ వాడి ఆటను చూసుండడు'అని రోహిత్ తెలిపాడు. దాంతో అక్కడ నవ్వులు వూసాయి.

**బడిలో చదువు కోలేదు.. కానీ**

ఇక బజ్బాల్ అంటే ఏంటో ఇప్పటికి తనకు తెలియదన్నాడు. 'అసలు బాజ్బాల్ అంటే ఏంటో నాకు తెలియదు. ఇంగ్లండ్ మాత్రం గతంలో కంటే మెరుగ్గా ఆడింది. అయినా ఇప్పటికీ ఈ బజ్బాల్ అర్థం ఏంటో తెలియదు. నేను స్కూల్లో పెద్దగా చదవుకోపోయినా.. క్రికెట్లో మాత్రం ప్రత్యర్థుల ఆటతీరును బాగా చదువుతాను. ఓ బ్యాటర్, కెప్టెన్గా నేర్చుకోవడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తాను.

ఈ సిరీస్లో తొలి మ్యాచ్లో గెలిచి ఇంగ్లండ్ మాపై ఒత్తిడి పెట్టినా మేం చాలా ప్రశాంతంగా ఉన్నాం. తిరిగివుంజుకోవడానికి కావాల్సిన మార్గాన్ని కనుగొన్నాం. ధర్మశాల పిచ్ పేస్ అనుకూలమా..? ర్యాంక్ టర్నరా? అనే చర్చ అనవసరం. పిచ్ ఎలా ఉన్నా మ్యాచ్ గెలవడమే మా ప్రధాన ఉద్దేశం. ర్యాంక్ టర్నర్ పిచ్ సిద్ధం చేసినా.. ఇరు జట్లకు అడ్వాంటేజేస్, డిస్ అడ్వాంటేజేస్ ఉంటాయి.

**ఎక్స్ట్రా పేసర్..**

ఈ సిరీస్ గెలిచిన తీరు నాకు చాలా సంతృఎప్తినిచ్చింది. ధర్మశాలలో నేను ఇప్పటి వరకు టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. జట్టులో ఉన్న ఇద్దరూ స్పిన్నర్లు, పేసర్లకు మాత్రం ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. వారు 2017లో ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడారు. పిచ్ మాత్రం చూడటానికి మంచి వికెట్లానే కనబడుతోంది.

భారత్లో ఉండే సాధారణ పిచ్లానే ఆరంభంలో స్వింగ్ అయ్యి.. తర్వాత స్పిన్కు అనుకూలించే అవకాశం ఉంది. ఈ మ్యాచ్లో ఎక్స్ట్రా పేసర్తో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే ఇంకా తుది జట్టును ఖరారు చేయలేదు. ధర్మశాల మైదానం నా హోమ్ గ్రౌండ్ ఫీలింగ్ను కలిగిస్తోంది. ఇక్కడి ప్రజలు ప్రేమ అలా ఉంది.'అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.

## ప్రతీ ఆటగాడినీ పూర్తిగా అర్థం చేసుకోవాలి : ధోనీ

ఐపీఎల్ వల్లనే విదేశీ ఆటగాళ్లను అర్థం చేసుకోగలిగానని చెన్నై సూపర్ కింగ్స్ సారథి, టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్ కోసం సమయాత్తం అవుతున్న ధోనీ.. మంగళవారమే చెన్నైకి చేరుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ ప్రీ సీజన్ ప్రాక్టీస్ క్యాంప్లో పాల్గొననున్నాడు. ఈ క్రమంలో ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ధోనీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఫస్ట్ సీజన్ నాటి సంగతులను గుర్తు చేసుకున్నాడు.

'ఐపీఎల్ అరంగేట్ర సీజన్ 2008లో చెన్నై సూపర్ కింగ్స్ చాలా సమతూకంగా ఉంది. అప్పటి జట్టులో స్టార్ ఆల్రౌండర్లు ఉన్నారు. మాథ్యూ హెడెన్, మైక్ హస్సీ, ముత్తయ్య మురళీధరన్, జాకోబ్ ఓరమ్ వంటి స్టార్ ఆటగాళ్లను ఒకే డ్రెస్సింగ్ రూమ్లో ఉంచడం.. అందరి గురించి పరస్పరం తెలుసుకోవడం నాకు సవాల్గా మారింది. ఒక జట్టుకు సారథ్యం వహించేటప్పుడు.. అందులో ప్రతీ ఆటగాడినీ పూర్తిగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఆటగాడి గురించి పూర్తిగా తెలిసినప్పుడే అతనిలోని బలాలు, బలహీనతలను అంచనా వేయగలం. అప్పుడే జట్టును సరైన దిశలో నడిపించగలం.

ఐపీఎల్ కారణంగానే నాకు విదేశీ ఆటగాళ్లను అర్థం చేసుకునే అవకాశం లభించింది. అప్పటి వరకు ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లతో నేను ఎక్కువగా మాట్లాడేవాడిని కాదు. కానీ ఐపీఎల్ కారణంగా వారితో సాన్నిహిత్యం పెరిగింది. ఈ టోర్నీతోనే విదేశీ ఆటగాళ్లను అర్థం చేసుకోగలిగాను. వారి సామర్థ్యాలతో పాటు బలహీనతలు తెలుసుకున్నాను. వారి సాంప్రదాయాలు ఏంతో కూడా తెలిసాయి. వీటి వల్లే ఐపీఎల్ మరింత ఆసక్తికరంగా ప్రత్యేకంగా మారింది.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. 16 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో ధోనీ 226 మ్యాచ్లకు సారథ్యం వహించాడు. అత్యధిక మ్యాచ్లు గెలిచిన తొలి ఐపీఎల్ కెప్టెన్గా కూడా రికార్డు అందుకున్నాడు. ఈ టోర్నీలో సీఎస్కే ధోనీ సారథ్యంలో 133 విజయాలందుకుంది. ఐదు టైటిళ్లను గెలిచింది. ఐపీఎల్ 2024 సీజన్కు మార్చి 22న తెరలేవనుండగా.. చెన్నై వేదికగా జరిగే తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ సీఎస్కే.. ఆర్సీబీతో తలపడనుంది.




## సాత్విక్ జోడీ శుభారంభం



ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 750 టోర్నీలో భారత డబుల్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిలు శుభారంభం చేసారు. పారిస్ ఒలింపిక్స్ 2024లో బ్యాడ్మింటన్ నిర్వహించే వేదికలోనే జరుగుతున్న ఈ టోర్నీలో మంగళవారం వురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్ జోడీ 21-13, 24-22 తేడాతో ఆన్యి సీన్-టేయి(మలేసియా) జోడీపై విజయం సాధించింది.రెండో రౌండ్లో మాన్వీయ్-కయ్ వుమ్ ద్వయంతో సాత్విక్-చిరాగ్ శెట్టిలు తలపడనున్నారు. మహిళల డబుల్స్లో వుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ ద్వయం కూడా శుభారంభం చేసింది. తొలి రౌండ్లో గాయత్రి-ట్రీసా 16-21, 21-19, 21-17 తేడాతో భారత్కే చెందిన అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టోపై చెమటోడ్చి విజయం సాధించారు. వురుషుల సింగిల్స్లో మాత్రం భారత్కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. తొలి రౌండ్లో లక్ష్యసేన్ 15-21, 21-15, 21-3తో సునెయమా(జపాన్)పై నెగ్గగా.. ప్రియాంశు రజావత్ 8-21, 15-21 తేడాతో టాప్ సీడ్ విక్టర్ అక్సెల్సెన్(డెన్మార్క్) చేతిలో పరాజయం పాలయ్యాడు.

# శర్వానంద్ బర్త్‌డే స్పెషల్



### మనమే శర్వా వరల్డ్ ఆఫ్ గ్లింప్స్

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ తన 35వ చిత్రం ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో చేస్తున్నారు. టీజీ విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్లో ఆలరించనున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత కాగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. శర్వానంద్ పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు టైటిల్, ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఏడిద రాజా చిత్రానికి అసోసియేట్ నిర్మాత. ఈ చిత్రానికి 'మనమే' అనే ఆహ్లాదకరమైన టైటిల్ లాక్ చేశారు, టైటిల్‌లో పూర్తి పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. పోస్టర్లో శర్వానంద్, చిన్నారి- విక్రమ్ ఆదిత్య, ఎత్తైన భవనం పైకప్పుపై చేతిలో పెయింట్ రోలర్లతో నిలబడి ఉన్నారు. బాబు వరల్డ్ గమనిస్తుండగా, శర్వా అతని వైపు చూస్తున్నాడు. ఫస్ట్ లుక్ పోస్టర్లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా చూడ వచ్చు. శర్వా స్వెట్షర్ట్, ట్రాక్ ప్యాంట్లో చాలా ఎలిగెంట్‌గా కనిపిస్తున్నాడు.

### శర్వా యూవీ క్రియేషన్స్ కొలాబ్రేషన్

ప్రస్తుతం తన 35వ చిత్రం 'మనమే' చేస్తున్న హీరో శర్వానంద్, నెక్స్ట యువి క్రియేషన్స్ నిర్మించబోతున్న ఎక్సయిటింగ్ ఫిల్మ్ కోసం సూపర్ హిట్ వెబ్ సిరీస్ 'లూజర్' ఫేమ్ దర్శకుడు అభిలాష్ కంకరతో జతకట్టనున్నారు. అభిలాష్ కంకర 'మా నాన్న సూపర్‌హీరో'తో డెబ్యు చేస్తున్నారు. శర్వా36 అతని సెకండ్ డైరెక్షన్ వెంచర్. విక్రమ్ సమర్ప ణలో వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మించను న్నారు. రన్ రాజా రన్, ఎక్స్‌ప్రెస్ రాజా, మహానుభావుడు.. మూడు పెద్ద బ్లాక్‌బస్టర్లను అందించిన శర్వానంద్‌కి యూవీ క్రియేషన్స్ లక్కీస్ట్ ప్రొడక్షన్ హౌస్. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా, ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా ఈ కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు. పోస్టర్ డస్టీ రోడ్ పై రేసులో బైక్ రైడర్లను చూపిస్తోంది. రేసులో తన ప్రత్యర్థులను అధిగమించేందుకు ఎత్తుగా ఎగురు తున్న రైడర్ జాకెట్‌పై 36ని మనం చూడవచ్చు. పోస్టర్ సూచించినట్లుగా, ఇది స్పోర్ట్స్ బేస్డ్ మూవీగా ఉండబోతోంది, ఇందులో హీరో బైక్ రైడర్‌గా కనిపిస్తారు. సినిమా పూజా కార్యక్రమా లతో గ్రాం డ్‌గా ప్రారంభమైయింది. ము హూర్తపు సన్నివే శానికి చిత్ర సమర్పకులు విక్రమ్, హీరో హీరోయిన్స్ పై క్లాప్ కొట్టారు. హీరో శర్వానంద్, దర్శకుడికి స్క్రిప్ట్ అందించారు.

### ఎకె ఎంటర్‌టైన్మెంట్స్ శర్వా37 అనౌన్స్ మెంట్

హీరో శర్వానంద్ కొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ కి సైన్ అప్ చేస్తున్నారు. తన 35వ చిత్రం 'మనమే' విడుదలకు సిద్ధమౌతుండగా, నెక్స్ట్ తన 36వ సినిమా చేయనున్నారు. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా శర్వా37 అనౌన్స్ చేశారు. తన గత సినిమా సామజవరగమనతో సెన్సేషనల్ హిట్ అందించిన డైరెక్టర్ రామ్ అబ్బరాజు శర్వా37కి దర్శకత్వం వహిస్తున్నారు. అడ్వెం చర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించను న్నారు. అనౌన్స్మెంట్ పోస్టర్లో శర్వానంద్ పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్, స్టైలిష్ అవతార్లో కనిపించారు. పోస్టర్లో సీరియస్గా చూస్తున్నారు. శర్వా37 జాయ్ ఫుల్ హిలేరియస్ రైడ్‌గా ఉండ బోతుంది. పోస్టర్ ని క్యారికేచర్ గా డిజైన్ చేశారు. హిలేరి యస్ రైటింగ్‌కి పేరుపొందిన రామ్ అబ్బరాజు, శర్వానంద్ను హ్యూమరస్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణుల ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశాల్ చంద్ర శేఖర్ సంగీతం అంది స్తుండగా, జ్ఞాన శేఖర్ వీఎస్ సినిమాటో గ్రఫర్ గా పని చేస్తున్నారు.



## కల్కి 2898ఎడి ఇటలీలో సాంగ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రేజీ కాంబినేష్ లో రూపొందుతున్న లార్జ్ దెన్ లైఫ్, ఫ్యుచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ గ్లోబల్ ఫిల్మ్ కల్కి 2898. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించబోతుంది. తాజాగా చిత్ర యూనిట్ సాంగ్ షూటింగ్ కోసం ఇటలీ వెళ్ళింది. ప్రభాస్, నాగ్ అశ్విన్, దిశా పటానీ పాటు యూనిట్ అంతా కలసి దిగిన ఫోటోని ఈ సందర్భంగా మేకర్స్ షేర్ చేశారు. ఇటలీలోని అద్భుతమైన లోకేషన్స్ లో పాటని చాలా గ్రాండియర్ చిత్రీకరించనున్నారు. 'కల్కి 2898' గత సంవత్సరం శాన్ డియాగో కామిక్-కాన్లో సంచలనం సృష్టించింది. టీజర్ గ్లింప్స్ ప్రపంచవ్యాప్త ప్రశంసలను పొందింది.

## గామి టీమ్ పై పశంసలు కురిపించిన రాజమౌళి



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి' మార్చి 8న మహా శివరాత్రి నాడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకొని హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. పలువురు సెలబ్రిటీల నుంచి ప్రోత్సాహకరమైన మాటలు కూడా సినిమాకి గొప్పగా హెల్ప్ అయ్యాయి. ఈ చిత్రానికి విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్లై కార్తీక్ శబరీష్ నిర్మించగా, వి సెల్యులాయిడ్ సమర్పిస్తున్నారు. తాజాగా 'ప్రైడ్ ఆఫ్ ఇండియన్ సినిమా' ఎస్ఎస్ రాజమౌళి గామి టీమ్పై ప్రశంసల వర్షం కురిపించారు. అసాధ్యమైన కలని సాకారం చేయాలంటే అహర్నిశలు కష్టపడాలని నిర్మాత కార్తీక్, దర్శకుడు విద్యాధర్ నన్ను కలుసుకుని, అద్భుతమైన విజువల్స్ సాధించడంలో వారి 4 సంవత్సరాల కృషి గురించి మాట్లాడినప్పుడు అనిపించింది. మార్చి 8న విడుదల కానున్న గామి టీమ్ మొత్తానికి శుభాకాంక్షలు అంటూ ఇన్స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు రాజమౌళి. రాజ మౌళి హృదయపూర్వక అభినందనపై ఆనందం వ్యక్తం చేసిన విశ్వక్ సేన్, దర్శకధీరుడికి ధన్యవాదాలు తెలి పారు. ఇది గాడ్ మ్యాన్ రాజమౌళిగారి నుంచి వచ్చింది.

## 4వ గామా అవార్డుల వేడుక



దుబాయ్లో ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డ్స 4 ఎడిషన్ అంగరంగ వైభవంగా జరిగింది. మార్చి 3న దుబాయ్ లోని జబీల్ పార్క్‌లో ప్రెస్టీజియస్‌గా ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్‌గామా అవార్డ్స వేడుకను ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ సారధ్యంలో గామా అవార్డ్స చైర్మన్ కేసరి త్రిమూర్తులుగారు గ్రాండ్ గా ఈ వేడుకను నిర్వహించారు.
టాలీవుడ్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ అవార్డ్స వేడుకలో2021, 2022, 2023 లో విడుదలైన చిత్రాలనుంచి - బెస్ట్ యాక్టర్(మేల్, ఫిమేల్), బెస్ట్ మూవీ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సింగర్ (మేల్, ఫిమేల్), బెస్ట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బెస్ట్ లిరిక్స్, బెస్ట్ సెలబ్రిటీ సింగర్, వంటి 42 కేటగిరీలకు అవార్డ్స అందజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి అతిరథ మహారథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## రామ్‌చరణ్‌తో జాన్వీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన నెక్స్ట పాన్ ఇండియా చిత్రం రామ్చరణ్16 కోసం ఉప్పెన ఫేమ్ యంగ్ ట్యాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానతో చేతులు కలిపారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్పై హై బడ్జెట్తో భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సినిమాతో గ్రాండ్గా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రం కోసం సెలెస్టి యల్ బ్యూటీ జాన్వీ కపూర్‌ను, ఆమె పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ స్వాగతం పలికారు. ఈ జోడి తెరపై అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులని మంత్రముగ్దులను చేయబోతోంది. ఈ మెగా వెంచర్కి, ఆస్కార్- విన్నింగ్ కంపోజర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

## భీమా అందరినీ అలరించే కమర్షియల్ ఎంటర్‌టైనర్



మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ భీమా. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవికశర్మ హీరోయిన్స్‌గా నటించారు. టీజర్ , ట్రైలర్, పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి8న మహా శివరాత్రి సంద ర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో దర్శకుడు ఎ హర్ష విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. నేను బెంగళూరులో పుట్టి పెరిగాను. ఇప్పటివరకూ అన్నీ కన్నడ సినిమాలే చేశాను. రాధామోహన్‌గారి నిర్మాణంలో వచ్చిన బెంగాల్ టైగర్ సినిమాలో రెండు పాటలకు కొరియోగ్రఫీ చేశాను. ఇప్పుడు వారి బ్యానర్‌లోనే భీమాతో తెలు గులో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా వుంది. కోవిడ్ సమయంలో ఈ చిత్ర సహ నిర్మాత శ్రీధర్ గారు కాల్ చేశారు. ఆయనే గోపీచంద్ గారితో పరిచయం చేయించారు. గోపీచంద్ గారికి ఓ కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. ఆయన ఎలాంటి కథని కోరుకుంటున్నారో అర్థమైయింది. ఓఎనిమిది నెలలు గ్యాప్ తీసుకొని భీమా కథని చెప్పాను. దాదావు స్క్రీన్ ప్లేతో సహా నేరేట్ చేశాను. కథ, నాన్ లీనియర్ స్క్రీన్ ప్లే, ఎమోషన్స్ అన్నీ ఆయనకి నచ్చాయి. అలా భీమా మొదలైయింది. ప్రేక్షకులు ఎప్పుడూ చాలా పరిణితితో వుంటారు. వారిని కథలో యంగేజింగ్‌గా వుంచడం కోసం కొత్త తరహా స్క్రీన్ ప్లేలని అనుస రించాలి. భీమా స్క్రీన్ ప్లే గ్రిప్పింగ్‌గా వుంటుంది. అందరికీ అర్థమౌ తుంది. ఎంటర్‌టైన్, ఎలివేషన్, ఎమోషన్ తో భీమా మంచి కమర్షియల్ సినిమాగా అలరిస్తుంది. సోషల్ మెసేజ్ కూడా వుంది. భీమా క్యారెక్టర్ చాలా ఎంటర్ టైనింగ్‌గా వుంటుంది. భీమా క్యారెక్టర్ ని అందరూ ఇష్టపడతారు. ఈ కథలో సెమీ ఫాంటసీ ఎలిమెంట్ కూడా వుంది. కమర్షియల్ టచ్‌లో ఫాంటసీ ఎలిమెంట్ బ్లెండ్ చేయడం చాలా కొత్తగా వచ్చింది. ఆడియన్స్ కు ఇది సరికొత్త అనుభూతిని ఇస్తుంది. గోపీచంద్‌గారు వండర్ ఫుల్ ఆర్టిస్ట్. చాలా మంచి పెర్ఫార్మర్. ఆయన సినిమాలన్నీ చూశాను. తనకి యూనిక్ బాడీ లాంగ్వేజ్ వుంది. భీమా పాత్ర ఆయనకే అద్భుతంగా నప్పుతుంది. ఆయన చాలా మంచి వ్యక్తిత్వం వున్న మనిషి. చాలా పాజిటివ్ గా ఎప్పుడూ నవ్వుతూనే ఉంటారు. భీమా పాత్రని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.

## ధూం ధాం ఫస్ట్ లుక్ పోస్టర్



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ధూం ధాం. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిశోర్ మచ్చ రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా ఈ సమ్మర్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ధూం ధాం సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను మూవీ టీమ్ ఆన్ లొకేషన్ లో రిలీజ్ చేశారు.

## మార్చి 8న బుల్లెట్

శ్రీ బండి సదానంద్ మెమరీ మేకర్స్ సోమిసెట్టి హరికృష్ణ సమర్పించు, తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం బుల్లెట్. చౌడప్ప దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హీరో



రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్ ,మనీషా దేవ్, జీవ ,విజయ రంగరాజు ,సంధ్య శ్రీ, నర్సింగ్ యాదవ్, జబర్దస్త్ అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మెగా ప్రొడ్యూసర్ ఏ.ఎం రత్నం, దర్శకులు వి సముద్ర ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏ.ఎం రత్నం మాట్లాడుతూ..ఈ సినిమా టైటిల్ కి తగ్గట్టే ఆరడుగుల బుల్లెట్టును ఇందులో హీరోగా సెలెక్ట్ చేశారు. ప్రతి సినిమాకు ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఇంపార్టెంట్. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికీ మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరుకుంటున్నా అని అన్నారు. దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ..మార్చి 8న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్ర దర్శకుడు చౌడప్ప గారు నాకు మంచి మిత్రుడు. మేమిద్దరం కలిసి గతంలో ఎన్నో చిత్రాలకు పని చేశాం. ఈ సినిమా కోసం చాలా ప్యాషన్‌తో వర్క్ చేశారు. ఈ సినిమాతో హీరో రవి వర్మ పెద్ద హీరో అవుతాడని ఆశిస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీచక్ర ఎండి శ్రీ హరినాథ్ గారు సినిమా విజయం సాధించాలని కోరుతూ చిత్ర యూనిట్ కు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

## రికార్డ్ బ్రేక్ ప్రీమియర్ షోల స్పందన

రికార్డ్ బ్రేక్ సినిమా ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న విడుదలవుతుంది. కాగా ఈ సినిమాకి సంబంధించిన ప్రీమియర్ షోలు వారం ముందే మీడియాకు ప్రదర్శించడమైనది. ప్రీమియర్ షోలకు వస్తున్న రెస్పాన్స్ చూసి చదలవాడ శ్రీనివాసరావుగారు మీడియాతో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దర్శకులు విజయేంద్ర ప్రసాద్‌గారు మాట్లాడుతూ : రికార్డ్ బ్రేక్ చాలా మంచి సినిమా. టెక్నికల్ వాల్యూస్, ఆర్ఆర్ చాలా బాగున్నాయి. ఇది ఒక కొత్త అటెంప్ట్. చదలవాడ శ్రీనివాసరావు గారి ధైర్యానికి మెచ్చుకోవచ్చు. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చే సినిమా అవ్వాలని అవుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. జయసుధగారు మాట్లాడుతూ ఈ సినిమాలో నిహార్ నటించిన చాలా ఆనందంగా ఉంది. నా కొడుకు చేశాడని కాకుండా చెప్తున్నా ఒక మంచి సినిమా చేసి ప్రేక్షకులకు ముందు తీసుకొస్తున్నారు. శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్ పై నేను చాలా సినిమాల్లో నటించాను. ఈ బ్యానర్ తో చదలవాడ శ్రీనివాసరావు గారితో చాలా మంచి అనుబంధం ఉంది. ఇప్పుడు ఈ బ్యానర్ నుంచి ఈ రికార్డ్ బ్రేక్ మూవీ రావడం చాలా ఆనందంగా అనిపిస్తోంది. సిని మాలో చాలా మంచి విలువలు ఉన్నాయి కచ్చితంగా అందరూ చూసి మెచ్చుకునే సినిమా అవుతుంది అన్నారు.



## షరతులు వర్తిస్తాయి లిరికల్ సాంగ్

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా ఈ నెల 15వ తేదీన థియేట్రికల్ రిలీజ్



కు రెడీ అవుతోంది. ఇవాళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సినిమా నుంచి 'ఆకాశం అందనీ..' లిరికల్ సాంగ్ ను మంత్రి సీతక్క చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తరతరాలుగా మహిళ ఈ సమాజంలో అణిచివేతకు గురవుతోంది. వారికంటూ ఉన్న ప్రత్యేకమైన రోజు ఈ ప్రపంచ మహిళా దినోత్సవం. మహిళలు పోరాడి సాధించుకున్న ఈ రోజున మహిళా గీత రచయిత చైతన్య పింగళి రాసిన 'ఆకాశం అందనీ..' లిరికల్ సాంగ్ ను నా చేతుల మీదుగా రిలీజ్ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. మధ్య తరగతి మనుషుల జీవితాలను ప్రతిబింబించే సినిమా షరతులు వర్తిసాయి. మన గ్రామాల్లో నివసించే మధ్య తరగతి మనుషుల జీవితా ల్లోని కథలు, వెతలు, భావోద్వేగాలన్నీ ఈ సినిమాలో చూస్తారు. ఈ సినిమా హీరో చైతన్య, ఇతర నటీనటు లకు, దర్శకుడు కుమారస్వామి, మామిడి హరికృష్ణ, లిరిసిస్ట్ చైతన్య పింగళి...అందరికీ నా శుభాకాంక్షలు. షరతులు వర్తిసాయి సినిమా మంచి విజయం సాధించా లని కోరుకుంటున్నా అని చెప్పారు.

## ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డ్స 2024 కర్టెన్ రైజర్ కార్యక్రమం



ఎంతో మంది గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక నిర్మాతలు తెలుగు సినిమా ఘనతను ప్రపంచానికి చాటారు. అలాంటి వారిని గౌరవించుకునే ప్రయత్నం చేస్తోంది ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డ్స కార్యక్రమం. తెలుగు ఫిల్మ్ అండ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫోరమ్ నుంచి నాగబాల సురేష్ ఆధ్వర్యంలో ఈ అవార్డ్స కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అవార్డ్స కార్యక్రమానికి విజన్ వివికె హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత విజయ్ కుమార్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. జ్యూరీ ఛైర్మన్‌గా తమ్మారెడ్డి భర ద్వాజ బాధ్యతలు తీసుకున్నారు. ఈ నెల 16వ తేదీన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డ్స కార్యక్రమం జరగనుంది. ఇవాళ ఫిలిం ఛాంబర్ లో ఈ అవార్డ్స కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.